రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త

## అన్ని వర్గాల సంక్షేమమే సీఎం కెసిఆర్ ధ్యేయం

**-పాఠశాలల ఐదు వేల రీడింగ్ రూమ్స్ ఏర్పాటు చేస్తాం...**

**-రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి**

సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి సబితా ఇంద్రారెడ్డి

**కడ్తాల్, జనవరి 05, ప్రభాతవార్త:**
తెలంగాణ రాష్ట్రంలో అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా సీఎం కేసీఆర్ పనిచేస్తున్నారని, స్వరాష్ట్రం లో ప్రతి ఇంటింటికి సంక్షేమ పథకాలు అందించిన ఘనత సీఎం కేసీఆర్‌కు దక్కుతుందని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. గురువారం కడ్తాల్ మండలంలోని ఏక్వాయిపల్లి గ్రామంలో జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పౌర పఠన మందిరాన్ని మంత్రి సబిత ఇంద్రారెడ్డి, ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్, రాష్ట్ర జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్ శ్రీధర్, సత్తు వెంకటరమణారెడ్డిలతో కలిసి ప్రారంభించారు. అనంతరం జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ పేదల, రైతుల ప్రభుత్వమని, గ్రామాల్లో చేతి కుల వృత్తుల వారికి చేయూతనిచ్చిన ప్రభుత్వమన్నారు. నిరుపేద విద్యార్థుల చదువు లను దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర వ్యాప్తంగా 1150 గురుకులాల్లో 10 తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు పెంచి విద్యను ప్రొత్సహిస్తున్న ఘనత తమ ప్రభుత్వానిదేనన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి వాకిటి కరుణ, డీఈఓ సుసింధర్‌రావు, జిల్లా పరిషత్ చైర్మన్ అనితరెడ్డి, జెడ్పీటీసీ జర్పుల దశరథ్‌నాయక్, సింగిల్‌విండో చైర్మన్ గంప వెంకటేష్‌గుప్త, సర్పంచ్ సాయిలు, ఎంపీటీసీ ఉమాపతి, సర్పంచ్‌లు ఎల్ఎన్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ నాలాపురం శ్రీనివాస్‌రెడ్డి, వైస్ చైర్మన్ తోటగిరి యాదవ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ జోగు వీరయ్య, లాయక్ అలీ తదితరులు ఉన్నారు.

## నేడు ఘట్‌కేసర్‌కు మంత్రి మల్లారెడ్డి రాక

**-రోడ్డు మరమ్మతుకు శంకుస్థాపన**

**ఘట్‌కేసర్, జనవరి 5, ప్రభాతవార్త:**
ఘట్‌కేసర్ మున్సిపల్ ఎన్ఎఫ్‌సీనగర్-అంకుశాపూర్ రోడ్డు మరమ్మత్తు పనులకు శంకుస్థాపన చేసేందుకు శుక్రవారం రాష్ట్ర కార్మికశాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి వస్తున్నారని ఘట్‌కేసర్ ఎంపిడిఓ అరుణ తెలిపారు. ఉదయం 11 గంటలకు మంత్రి మల్లారెడ్డి స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి రోడ్డు పనులకు కొబ్బరికాయలు కొట్టి పనులు ప్రారంభిస్తారని పేర్కొన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా ఎన్ఎఫ్‌సీనగర్-అంకుశాపూర్ మధ్య రోడ్డు గుంతలు పడి ప్రమాదకరంగా మారడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఎట్టకేలకు నిధులు మంజూరు కావడంతో పనులు చేపట్టనుండగా స్థానిక ప్రజాప్రతినిధులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## దేవాలయ భూముల్లో అక్రమ నిర్మాణాల కూల్చివేతలు

**శామీర్‌పేట, జనవరి 5, ప్రభాతవార్త**
దేవాలయ భూముల్లో అక్రమ నిర్మాణాలను దేవాదాయ, రెవెన్యూ, మున్సిపల్ అధికారులు పోలీసు బందోబస్తుతో చేరుకుని జెసిబితో కూల్చివేతలు చేపట్టారు. గురువారం శామీర్‌పేట మండలం తూంకుంట మున్సిపాల్టీలోని దేవరయాంజాల్‌లోని దేవాలయ భూములు సర్వేనెంబరు 694లో గల అక్రమ నిర్మాణాలను గుర్తించి దేవాదాయశాఖ ఇన్స్పెక్టర్, శామీర్‌పేట తహసీల్దార్, గిర్దావర్, మున్సిపల్ మేనేజర్‌లు, సిబ్బంది పాల్గొని పోలీసు బందోబస్తుతో వెళ్లి జెసిబితో కూల్చివేశారు.

దేవరయాంజాల్‌లోని దేవాలయ భూముల్లో అక్రమంగ నిర్మిస్తున్న వాటిని జెసిబితో కూల్చివేతలు చేపట్టిన అధికారులు

# ప్రమాదపుటంచున ప్రయాణం

**-సమయ పాలన పాటించని ఆర్టీసీ..**
**-సమయానికి బడికి వెళ్ళేందుకు ఆపసోపాలు పడుతున్న విద్యార్థులు**
**-విద్యార్థులపై ఆర్టీసీ చిన్నచూపు తగదంటున్న విద్యార్థుల తల్లిదండ్రులు**

**వికారాబాద్, జనవరి 05, ప్రభాతవార్త:**
పేరుకే జిల్లా కేంద్రం. బడికి వెళ్ళే పిల్లలకు కనీసం బస్సులు కరువయ్యాయి. సమయపాలన పాటించకుండా ఇష్టానుసారంగా బస్సులు నడుపుతుండటంతో విద్యార్థులు నానా ఇబ్బందులు పడుతున్నారు. ప్రమాదం అని తెలిసినా..బస్సు ఫుట్‌బోర్డు పై వేలాడుతూ విద్యార్థులు పాఠశాలకు బయల్దేరుతున్నారు. అది చూసిన విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. బడికి సమయానికి వెళ్ళేందుకు విద్యార్థులు పడుతున్న ఆపసోపాలు వర్ణనాతీతం. ఇలాంటి సంఘటనలు వికారాబాద్ జిల్లా కేంద్రంలో ప్రతినిత్యం దర్శనమిస్తాయి. వికారాబాద్ నుంచి మన్నెగూడ వైపుగా ఉన్న ప్రభుత్వ పాఠశాల, కళాశాలలకు ఉదయం వేళల్లో విద్యార్థులు వెళ్తుంటారు. సమయానికి ఆర్టీసీ బస్సులు రాకపోవడం విద్యార్థులు నానా ఇబ్బందులు పడుతున్నారు. ఎన్నెపల్లి, శివారెడ్డిపేట్, పూడూరు మండలం ఎన్నెపల్లి మాడల్ స్కూల్స్ కు వెళ్ళేందుకు విద్యార్థులు ఉదయం వేళల్లో వికారాబాద్ బస్టాండ్, ఎన్టీఆర్ చౌరస్తాలో వేచి ఉంటారు. ఉదయం 10 గంటల నుంచి 10 గంటల వరకు విద్యార్థులు వేచి ఉన్న ఒక్క బస్సు కూడా రాకపోవడంతో విద్యార్థులు నానా ఇబ్బందులు పడుతున్నారు. ఈ మధ్య కాలంలో ఆర్టీసీ అధికారులు పెళ్లిళ్ళు..పేరంటాలకు ప్రాధాన్యమిస్తూ బస్సులను పంపుతుండటంతో..విద్యార్థులకోసం నడుపాల్సిన బస్సులను ఆర్టీసీ అధికారులు నడుపడం లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఎంతసేపు వేచి ఉన్న ఆర్టీసీ బస్సులు రాకపోవడంతో పాఠశాల సమయం దాటిపోతుందని కొందరు విద్యార్థులు ప్రైవేటు వాహనాల్లో పాఠశాలకు వెళ్తున్నారు. మరికొంతమంది నిరుపేద విద్యార్థులు ఆర్టీసీ బస్సునే నమ్ముకుని వికారాబాద్ బస్టాండ్, ఎన్టీఆర్ చౌరస్తాలో గంటల తరబడి వేచి ఉంటున్నారు. ఒకవేళ ఆర్టీసీ ఆర్డినరీ బస్సు వచ్చినా..అప్పటికే ఇతర ప్రయాణికులతో సీట్లన్ని నిండి ఉంటున్నాయి. చేసేదేమిలేక ఫుట్‌బోర్డుపై వేలాడుతూ విద్యార్థులు ప్రయాణం చేస్తున్నారు. తమ బిడ్డల అవస్థలను చూసిన విద్యార్థుల తల్లిదండ్రులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. ఆర్టీసీ బస్సు ప్రయాణం సురక్షితం అంటూ బస్సు ప్రాంగణాల్లో, బస్సులోపల రాయడం తప్పా..
తమ పిల్లలకు సురక్షిత ప్రయాణం కల్పించడం లేదంటూ విద్యార్థుల తల్లిదండ్రులు అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైన సంబంధిత ఆర్టీసీ అధికారులు స్పందించి ఉదయం వేళల్లో వికారాబాద్-మన్నెగూడ వైపు నడిచే బస్సుల విషయంలో సమయపాలన పాటించాలని పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

ఆర్టీసీ అధికారులు

బస్సు ఫుట్‌బోర్డుపై వేలాడుతూ ప్రయాణిస్తున్న విద్యార్థులు

**-నెల రోజుల్లో ఒక్క రోజైన సమయానికి బస్సు రాలేదు**

**ః లక్ష్మీనాథ్, మాడల్ స్కూల్ విద్యార్థి**
గడిచిన నెల రోజులుగా ఒక్క రోజైన సమయానికి ఆర్టీసీ బస్సు రాలేదు. వచ్చినా..అప్పటికే బస్సు ప్రయాణికులతో నిండిఉండటంతో తమ తోటి విద్యార్థులందరు నిల్చుని ప్రయాణించాల్సి వస్తుంది. ఉదయం 8.30 గంటల నుంచి 10 గంటల వరకు ఆర్డినరీ బస్సు కోసం ఎన్టీఆర్ చౌరస్తాలో తమ తోటి మిత్రులతో కలిసి వేచి ఉంటున్నాము. హైదరాబాద్ వైపు ఎక్స్‌ప్రెస్ బస్సులు వస్తాయి తప్పా..ఆర్డినరీ బస్సులు రావు. ఎక్స్‌ప్రెస్ బస్సులో ఎక్కేద్దామనుకుంటే మాడల్ స్కూల్ వద్ద స్టాప్ లేదంటూ బస్సు కండక్టర్ ఎక్కించుకోవడం లేదు. దీంతో ఉదయం 10 గంటల వరకు ఎన్టీఆర్ చౌరస్తాలోనే వేచి ఉండాల్సి వస్తుంది. స్కూల్‌కు ఆలస్యంగా వెళ్ళితే..ఉపాధ్యాయులు కోప్పడుతున్నారు. ఇప్పటికైన ఆర్టీసీ అధికారులు స్పందించి ఉదయం వేళల్లో వికారాబాద్-మన్నెగూడ వైపు ఆర్డినరీ బస్సులను పాఠశాల వేళల్లో నడుపాలి. లేని పక్షంలో పాఠశాల విద్యార్థులందరం ధర్నా చేసేందుకు సిద్ధమవుతాం.

# ప్రభుత్వ నిబంధనలను యథేచ్ఛగా ఉల్లంఘిస్తున్న క్రషర్ యజమాన్యం

**-ప్రైవేట్ వ్యక్తుల ఇష్టారాజ్యం నడుస్తుంది**
**-ప్రభుత్వ అనుమతులు తప్పనిసరి.... కానీ ప్రైవేట్ వ్యక్తులకు ఇవేవి పట్టవు**
**-దీనిపై దృష్టి సారించి చర్యలు చేపట్టాల్సిన అధికారుల తీరు ఇప్పుడు వివాదాస్పందమవుతుంది**

**కొత్తూర్, జనవరి 5, ప్రభాతవార్త :**
కొత్తూర్ మండలంలోని ఇన్ముల్‌నర్వ గ్రామపంచాయతీ పరిధిలో గల హజరత్ జహంగీర్ పీర్ దర్గా పరిసర ప్రాంతాల్లో క్రషర్ మిషన్ నడుపుతున్న వ్యాపారులు ప్రభుత్వ నియమ నిబంధనలను యథేచ్ఛగా ఉల్లంఘిస్తూ తమ వ్యక్తిగత వ్యాపార నిర్వహణ అవసరాల కోసం పోలీసుల సాక్షిగా ఈ దర్గాను నమ్ముకుని గత 50సంవత్సరాలుగా చిరువ్యాపారులు నడుపుకుంటూ బతుకు ఈడుస్తున్న నిరుపేద ప్రజల చిరుదుకాణాలను కూల్చివేసి మరీ ప్రభుత్వ రహదారులపై ఏకంగా సిసి రోడ్లను వేసుకుంటున్నారు. సిద్దాపూర్ మైనింగ్ కేంద్రం నుంచి దర్గా వరకు సుమారు రెండున్నర కిలోమీటర్ల పోడవున్న ప్రభుత్వ రహదారిపై అనునిత్యం స్థానిక క్రషింగ్ కేంద్రానికి సంబంధించిన దాదాపు 40 నుంచి 50టన్నుల భారీ బరువుతో కూడిన వాహనదాలు దర్గా మీదుగా రాకపోకలు సాగిస్తుంటాయి. అయితే దర్గా వరకు మార్గమధ్యలో వాటికి రాకపోకలకు ఎలాంటి దర్గాకు వచ్చేసరికి దుకాణాల మూలమలుపు వద్ద దర్గా దర్శనానికి వచ్చే భక్తుల జనసంచారం అధికంగా ఉండటంతో దుకాణాల మలుపుల వద్ద వాహనాలు మల్లెందుకు ఇబ్బందిగామారింది. దీంతో ఆ ప్రాంతంలో ఏ రకమైన రహదారి నిర్మాణానికి ప్రభుత్వం తరపున అనుమతులు రాకున్న నిరుపేద చిరువ్యాపారులకు కల్లబొల్లి కబుర్లతో మభ్యపెట్టి పోలీసుల సహాయంతో దుకాణాలను తొలగించారు. ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం హజరత్ జహంగీర్ పీర్ దర్గా పర్యాటక కేంద్రం నిర్వహణ మొత్తం వక్ఫ్ బోర్డు ఆదీనంలో ఉండటంతో ఈ ప్రాంతంలో ఎలాంటి కార్యక్రమాలు చేపట్టాలన్న స్థానిక సూపరిండెంట్ అనుమతులు తీసుకోవడంతో పాటు సంబంధిత గ్రామపంచాయతీ పాలకవర్గం సంబంధిత అభివృద్ధి పనుల తీర్మాణం ఆమోధించిన తర్వాత పంచాయతీరాజ్ అధికారుల పర్యవేక్షణలో అభివృద్ధి పనులను నిర్వహించాల్సి ఉంటుందన్నారు. అంతేకాకుండా రహదారులు రోడ్ల వంటి నిర్మానాల కోసం ముఖ్యంగా భారీ వృక్షాలను కూల్చాలంటే అటవీశాఖ అనుమతులు తప్పనిసరి అయినా అలాంటివి ఏమి లేకుండా వ్యాపారులు పర్యావరణానికి హాని చేకూర్చేలా భారీ వృక్షాలను పెద్ద సంఖ్యలో ఇష్టారీతిన నరికి వేశారు. క్రషన్ మైనింగ్‌లో ఓ సంస్థకు మైనింగ్ అనుమతుల పునరుద్ధరణ సందర్భంగా నిర్వహించిన కాలుష్య నియంత్రణ మండలి ప్రజాభిప్రాయ సేకరణలో పలువురు రైతులు వాహనాల రాకపోకలతో ఆ దుమ్ము పొలాలపై పడి కూరగాయాలు, పూల తోటలు తీవ్రంగా దెబ్బతింటున్నాయని ఆవేధన వ్యక్తం చేశారు. ప్రైవేట్ వ్యక్తులు ప్రభుత్వ స్థలల్లో అనుమతులు లేకుండా ఏవైనా కార్యక్రమాలు చేపడితే సంబంధిత అధికారులు వెంటనే పర్యవేక్షించి స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయాల్సి ఉన్న సంబంధిత అధికారులు ఇప్పటి వరకు నోరు మెదపకుండా ఉన్నా వారు మనకుండా ఉండడంతో వివాహంలో వారి పాత్రపై ప్రజలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. దర్గాలో పోలీసులు, అధికార సాక్షిగా రెక్కాడితే గాని డొక్కాడని నిరుపేద ప్రజల మానవ హక్కుల ఉల్లంఘన సుస్పష్టంగా కనిపి స్తున్న గాని సంబంధిత అధికారలు ఎందుకు నోరు మెదపడం లేదనేది ఇప్పుడు ప్రశ్నగా మారింది. దీనిపై వామపక్ష నేతలు మానవ హక్కుల కమి షనర్‌ను ఆశ్రయించేందుకు సిద్ధపడుతున్నట్లు సమాచారం.

వ్యాపార సముదాయలను కూల్చివేస్తున్న దృశ్యం

జేపీ దర్గా వద్ద సీసీ రోడ్డు

## సిఎస్‌ను, కమిషనర్‌ను కలిసిన టిజిఓస్ నాయకులు, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్సు అధికారులు

**-దీర్ఘకాలిక సమస్యలపై వినతి..స్పందించిన వైనం**

తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ యూనియన్,సర్వే అండ్ ల్యాండ్ రికార్డు అధికారులు సిఎస్ సోమేశ్‌కుమార్‌ను కలిసిన దృశ్యం

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి జనవరి 5, ప్రభాతవార్త**
ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేశ్‌కుమార్‌ను, సర్వే అండ్ ల్యాండ్ రికార్డు రాష్ట్ర కమిషనర్ రాహుల్‌బొజ్జాలను తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ యూనియన్,సర్వే అండ్ ల్యాండ్ రికార్డు శాఖల రాష్ట్ర అధ్యక్షులు నరహరిరావు ఆధ్వర్యంలో మేడ్చల్ జిల్లాకు చెందిన సంబంధిత టిజిఓస్ అధికారులు కలిశారు. గురువారం రాష్ట్ర నాయకులతో మేడ్చల్ జిల్లా సంబంధిత అధికారులు కలిసి సమస్యలను వారి దృష్టికి తీసుకవెళ్లారు. డిపార్ట్‌మెంట్‌లో రీఆర్గనైజేషన్, ధీర్గకాలంగ గెజిటెడ్ ఆఫీసర్స్ ఎదుర్కుంటున్న సమస్యలు, బదిలీలు, పలు సమస్యలను వారి దృష్టికి తీసుకవెళ్లటం జరిగిందన్నారు. వీటిపై సిఎస్ సోమేశ్‌కుమార్, కమిషనర్ రాహుల్‌బొజ్జాలు సానుకూలంగ స్పందించినట్లు టిజిఓస్ నాయకులు వెల్లడించారు. దీనికి వారికి టిజిఓస్ నాయకులు దన్యవాదాలు తెలిపినట్లు జిల్లా నాయకులు పేర్కొన్నారు. వారితో పాటు రాష్ట్ర ఉన్నతాధికారులను కలిసిన వారిలో జాయింట్ డైరక్టర్ ఎ.భాస్కర్, టిజిఓస్,సర్వేల్యాండ్ రికార్డు ర్టా ప్రసిడెంట్ నరహరిరావు, సెక్రటరీ మేడ్చల్ జిల్లా సర్వే అండ్ ల్యాండ్ రికార్డు అధికారి రాంచందర్, కోశాధికారి వి.శ్రీరామ్, నాగేందర్, మహేశ్, రాము, తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనులు భేష్

**షాబాద్, జనవరి 5, ప్రభాతవార్త :**
జాతీయ ఉపాధి హామీ పథకం కింద అమలవుతున్న పనులు చాలా బాగున్నాయని కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ కార్యదర్శి అమర్జిత్ సిన్హా తెలిపారు. గురువారం మండలంలో కక్కులూర్,కేసారం, సర్దార్‌నగర్ గ్రామాల్లో ప్రధానమంత్రి కార్యాలయానికి చెందిన అడ్వైజరీ చైర్‌పర్సన్ పబ్లిక్ కార్యదర్శి ప్రవీణ్ మోహతా, కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ ప్రొఫెసర్ జ్యోతి సత్యపాలన్ ఆధ్వర్యంలో 10మంది సభ్యులు గ్రామాల్లో పర్యటించారు. గ్రామాల్లో పల్లె ప్రకృతి వనం, డంపింగ్‌యార్డులు, వైకుంఠదామాలు, ఫాంఫండ్స్, క్రీడాప్రాంగణాలను పరిశీలించారు. ఉపాధి హామీ కూలీలు, రైతులతో మాట్లాడారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... ఉపాధి హామీ పనులు చాలా బాగున్నాయని కితాబిచ్చారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర గ్రామీణాభివృద్ధిశాఖ స్పెషల్ ఆఫీసర్ ప్రసాద్, గ్రామీ ణాభివృద్ధి శాఖ జాయింట్ కమీషనర్ ప్రదీప్‌శెట్టి, ఎమ్మెల్యే కాలెయాదయ్య, ఎంపీపీ కోట్ల ప్రశాంతిమహేందర్‌రెడ్డి, జడ్పీటీ సీ సీఈవో దిలీప్‌కుమార్, డీపీవో శ్రీనివాస్‌రెడ్డి, ఏపీడీ నీరజ, ఎంపీడీవో అనురాధ, ఎంపీవో మధుసూదన్‌రెడ్డి, సర్పంచులు భానూరి మమతజీవన్‌రెడ్డి, స్వరూపనర్సింలు, నాయకులు మధుసూదన్‌రెడ్డి, జీవన్‌రెడ్డి, శ్రీరాంరెడ్డి, నర్సింలు, ఏపీవో వీరాసింగ్,గ్రామస్థులు తదితరులు ఉన్నారు.

కక్కులూర్‌లో ఫాంఫండ్‌ను పరిశీలిస్తున్న కేంద్ర బృందం

## మేడ్చల్ మున్సిపల్ చైర్ పర్సన్‌కు వ్యతిరేకంగా నిరసన

**-మున్సిపల్ చైర్మన్ వద్దంటూ స్వపక్ష, విపక్ష కౌన్సిలర్ల మౌన ప్రదర్శన**

**మేడ్చల్, జనవరి 5. ప్రభాతవార్త ః**
మేడ్చల్ మున్సిపల్ చైర్ పర్సన్ దీపిక నర్సింహరెడ్డిపై మున్సిపల్ కౌన్సిలర్ల వ్యతిరేక నిరసన ప్రదర్శనలు తారా స్థాయికి చేరాయి. మున్సిపల్ చైరన పర్సన్ వద్దంటూ నినాదాలతో ప్లే కార్డులను ప్రదర్శిస్తూ మేడ్చల్‌లో స్వపక్ష, విపక్ష పార్టీల మున్సిపల్ కౌన్సిలర్లు ముఖానికి నల్ల గుడ్డాలు ధరించి నిరసన చేపట్టారు. మేడ్చల్ మున్సిపల్ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన మున్సిపల్ కౌన్సిల్ సమావేశానికి వెళ్లకుండా కౌన్సిలర్లు దీక్షకు దిగారు. మున్సిపల్ చైర్మన్‌కు హఠావో మేడ్చల్‌కు బచావో, అవినీతి మున్సిపల్ చైర్ పర్సన్ వద్దు అభివృద్ధి కావాలి అంటూ స్వపక్ష బీఆర్ఎస్‌కు చెందిన మున్సి పల్ వైస్ చైర్మన్, కౌన్సిలర్లతో పాటు కాంగ్రెస్ పార్టీకి చెందిన కౌన్సిలర్లు మేడ్చల్ పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి మెమోరాండం సమర్పించారు. అనంతరం మున్సిపల్ కార్యాలయానికి వెళ్లి, కార్యాలయం ముందు బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ కౌన్సిలర్లు మాట్లాడుతూ మేడ్చల్ మున్సిపాలిటిలోని తమ వార్డులు ఎలాంటి అబివృద్ధికి నోచుకోవడం లేదని, వచ్చిన రెవెన్యూను పక్క దోవ పట్టిస్తూ చైర్ పర్సన్ నిధులను స్వాహా చేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. మున్సి పల్ చైర్ పర్సన్‌కు తమ వార్డు అభివృద్ధి పై ఎన్నిసార్లు విన్నవించినా పట్టించుకున్న పాపాన పోకుండా యదేచ్ఛగా అక్రమాలకు పాల్పడుతూ నిధులను దుర్వినియోగం చేస్తున్నారని అన్నారు. ఈ విషయంలో ఆమెకు పెద్ద మనుషుల అండ ఉండటం చేతనే నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ కౌన్సిలర్లను తక్కువ చేసి అగౌరపరుస్తున్నారని వారు ఆరోపించారు. గతంలో కేవలం బీఆర్ఎస్ పార్టీకి చెందిన కౌన్సిలర్లు మాత్రమే చైర్‌పర్సన్ పట్ల నిరసన జ్వాలను రేకెత్తించగా వారికి మద్దతుగా గురువారం కాంగ్రెస్ పార్టీకి చెంది న కౌన్సిలర్లు కూడా వత్తాసు పలుకుతూ వారికి మద్ద తుగా నిలువడంతో పరిస్థితి మరింత ఉద్రిక్తంగా మారింది. మేడ్చల్‌లో మున్సిపల్ వ్యవహారాల్లో లోలోపలనే గత కొంతకాలంగా ఇలాంటి పరిస్థితిలు రేకెత్తుతున్నా ఉన్నతాధికారులు గాని, మంత్రిగా ఉన్న స్తానిక ఎమ్మెల్యే కాని పట్టించుకోకుండా చూసి చూడనట్లుగా వ్యవహరిస్తుండంతో పలు అనుమా నాలు రేకెత్తిస్తున్నాయి, ఇప్పటికైనా అధికారులు గాని , రాజకీయ వ్యవస్థ గాని స్పందించపోతే మేడ్చల్‌లో అభివృద్ధికి ఆటంకం ఏర్పడి తీవ్ర పరినామాలు ఎదుర్కునే పరిస్తితి ఉందని విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. కాగా గురువారం జరిగిన కౌన్సిల్ సమావేశాన్ని వ్యతిరేకించిన వారిలో మేడ్చల్ మున్సిపల్ వైస్ చైర్మన్ చీర్ల రమేష్, కౌన్సిలర్లు కౌడ మహేష్, మానస శ్రవణ్, దేవరాజ్, గణేష్, స్వామి యాదవ్, మణికంఠగౌడ్, సాయికుమార్, నడికొప్పు నాగరాజు, ప్రియాంక మధూకర్ యాదవ్, శ్రీనివాస్‌రెడ్డి, హరికృష్ణ యాదవ్, ఉమా నాగరాజు ముదిరాజ్, అర్చన సందీప్‌గౌడ్, భవాణి రాఘవేందర్ గౌడ్, కృష్ణవేణి రవీందర్‌రెడ్డి, మాధవి నరేందర్, బీఆర్ఎస్ పార్టీ,కాంగ్రెస్ తదితర నాయకులు పాల్గొన్నారు.

మేడ్చల్ అంబేద్కర్ విగ్రహం వద్ద నల్ల గుడ్డలతో నిరసన చేపడుతున్న మున్సిపల్ కౌన్సిలర్లు

## బూత్ స్థాయిలో పార్టీని బలోపేతనం చేయాలి

**-చేవెళ్ల అసెంబ్లీ పాలక్ జితేందర్‌రెడ్డి పిలుపు**

చేవెళ్లలో బూత్‌స్తాయి సమావేశంను జ్యోతి వెలిగించి ప్రారంభిస్తున్న చేవెళ్ల అసెంబ్లీ పాలక్ ఎపీ జితెందర్‌రెడ్డి

**చేవెళ్ళ,జనవరి 5,ప్రభాతవార్త**
బూత్ స్థాయిలో పార్టీని బలోపేతనం చేసేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని చేవెళ్ల అసెంబ్లీ పాలక్ జితెందర్‌రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం చేవెళ్ల మండల కేంద్రంలో బూత్ స్థాయి కార్యవర్గ సమావేశంను చేవెళ్ల మండల పార్టీ అధ్యక్షుడు దేవర పాండురంగారెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా చేవెళ్ల అసెంబ్లీ పాలక్ ఎపీ జితెందర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజా ప్రతినిధులుగా రాణించాలంటే పార్టీని గ్రామ స్థాయిలో పటిష్టం చేయాలన్నారు. అధికార పార్టీ నేతలు అవినీతికి అలవాటు పడ్డారని, అదికారులు కూడ అవినీతి అదికార పార్టీ నాయకులకే వత్తాసు పలుకుతున్నారన్నారు.అవినీతిపై యువత స్పందించాలని, అధికారుల అవినీతిపై సోషల్ మిడియా ద్వారా నిలదీ యాలన్నారు. సామాజిక బాధ్యతగా వ్యవహరించి ప్రధాన మంత్రి నరేంద్రమోడీ సుపరిపాలను ప్రజలకు వివరించాలన్నారు. ఈ కార్యక్ర మంలో మాజీ ఎంపి కొండ విశ్వేశ్వర్‌రెడ్డి,నియోజకవ్గ నాయకుడు కంజర్ల ప్రకాష్, మండల పార్టీ అధ్యక్షుడు పాండురంగారెడ్డి, ప్రధాన కార్యదర్శి అత్తెల్లి అనంతరెడ్డి, సీనియర్ నాయకుడు అత్తెల్లి విఠల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లాలో తుది ఓటర్ల జాబితా వెల్లడి

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి జనవరి 5, ప్రభాతవార్త :** మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లాలో తుది ఓటర్ల జాబితా వెలువడింది. జిల్లా పరిధిలోని ఐదు అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించి ఓటర్ల సంఖ్య వివరాలు ఇలా ఉన్నాయి. మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లాలో మొత్తం 25,24,951మందికి చేరినట్లు అధికారుల ద్వారా వెల్లడైంది. ఓటర్ల వివరాలు జిల్లాలో పరిశీలిస్తే మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గంలో 5,53,785మంది ఓటర్లు ఉండగ వీరిలో 2,85,957మంది పురుషులు, 2,67,786మంది మహిళలు ఇతరులు 42మంది ఓటర్లు ఉన్నారు. మల్కాజ్‌గిరి నియోజకవర్గంలో 4,42,053మంది మొత్తం ఉండగ, వీరిలో పురుషులు 2,23,357మంది ఉండగ, మహిళలు 2,8,693మంది ఇతరులు 3 ఉన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో 6,12,700మొత్తం ఓటర్లు ఉండగ వీరిలో పురుషులు 3,22,566మంది ఉండగ, మహిళలు 2,90,010మంది, ఇతరులు 124మంది ఉన్నారు. కూకట్‌పల్లి నియోజకవర్గంలో 4,26,465మంది మొత్తం ఓటర్లు ఉండగ వీరిలో పురుషులు 2,24,070మంది ఉండగ, మహిళలు 2,02,276మంది, ఇతరులు 119మంది ఉన్నారు. ఉప్పల్ నియోజకవర్గంలో 4,89,948మంది మొత్తం ఓటర్లు ఉండగ వీరిలో పురుషులు 2,55,386మంది ఉండగ, మహిళలు 2,34,528మంది, ఇతరులు 34మంది ఉన్నారు. మేడ్చల్ జిల్లాలో మొత్తం 25,24,951మంది ఓటర్లు ఉండగ వీరిలో పురుషులు 13,11,336మంది ఉండగ, మహిళలు 12,13,293మంది, ఇతరులు 322మంది ఉన్నారు. మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లాలో ఓటర్ల తుది జాబితాను సంబంధిత అధికారులు విడుదల చేశారు. జిల్లాలోని ఐదు అసెంబ్లీ నియోజకవర్గాల్లో కొత్త చేరిన ఓటర్లతో ఆయా నియోజకవర్గాల్లో ఓటర్ల సంఖ్య కూడ పెరిగినట్లు స్పష్టం అవుతుంది. 18ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు కావటానికి చర్యలు చేపట్టటంతో ఓటర్ల సంఖ్య పెరిగినట్లు చెప్పవచ్చు.

## నేడు కీసరగుట్ట చైర్మన్‌గా తటాకం రమేష్‌శర్మ ప్రమాణ స్వీకారం

**కీసర,జనవరి5,ప్రభాతవార్తః**
తెలంగాణాలోనే సుప్రసిద్ధ శైవక్షేత్రమైన కీసరగుట్ట శ్రీ భవానీ రామలింగేశ్వరస్వామి ఆలయ చైర్మన్‌గా తటాకం రమేష్‌శర్మ నేడు (శుక్రవారం) ప్రమాణ స్వీకారం చేయనున్నారు.కీసరగుట్ట ఆలయానికి తటాకం కుటుంబం నుంచి ఒకరు చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టడం ఆనవాయితీగా వస్తుంది.ఈ సందర్భంగా రమేష్‌శర్మ మాట్లాడుతూ వచ్చే నెలలో జరుగబోయే మహాశివరాత్రి బ్రహోత్సవాలకు గత సంవత్సరం జరిగిన పొరపాట్లను దృష్టిలో పెట్టుకుని భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు చేస్తామన్నారు.

## సమస్యల పరిష్కారానికి మొదటి ప్రాధాన్యత ఇస్తా

డ్రైనేజ్ పనులను ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్పర్సన్

**శంకర్‌పల్లి, జనవరి 5, ప్రభాతవార్త :**
మున్సిపల్‌లో నెలకొన్న సమస్యల పరిష్కరానికి మొదటి ప్రాధాన్యత ఇస్తానని శంకర్‌పల్లి మున్సిపల్ చైర్పర్సన్ సాత విజయలక్ష్మి ప్రవీణ్‌కుమార్ తెలిపారు, గురువారం మున్సిపల్ పరిధిలోని 1,10, 14 వార్డులలో 13లక్షల రూపాయాలతో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ పనులను ప్రారంభించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ.... మున్సిపల్ మౌలిక సదుపాయల కల్పనకు మొదటి ప్రాధాన్యత ఇచ్చి జిల్లాలోనే ఆదర్శ మున్సిపాలిటీ చేయడానికి నిరంతరం పాటుపడుతానన్నారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మెన్ బి.వెంకట్‌రాం రెడ్డి, కౌన్సిలర్లు సంతోష్, లావణ్యశ్రీనివాస్‌రెడ్డి, శ్వేతపాండురంగారెడ్డి, చంద్రమౌళి, ఏఈ, మున్సిపల్ సిబ్బంది, నాయకులు రాజేశ్వర్‌గౌడ్ తదితరులు ఉన్నారు.

## అయ్యప్పస్వామికి వెండి, బంగారు అభరణాలు బహూకరణ

వెండి, బంగారు అభరణాలు అందజేస్తున్న భక్తులు మమతరాఘవేంద్రరావు దంపతులు.

**షాద్‌నగర్, జనవరి 5, (ప్రభాతవార్త) :**
షాద్‌నగర్ పట్టణంలోని శ్రీ శివమారుతి గీతా అయ్యప్ప దేవాలయంలో అయ్యప్ప స్వామికి గురువారం పట్టణానికి చెందిన పదుకొనె మమత రాఘవేంద్రరావు దంపతులు వెండి, బంగారంతో చేసిన అభరణాలను బహుకరించారు. అమ్మవారి వెండి ముఖం (తోడుగు), ఒక తులం బంగారం పుస్తెలు, ఒక కిలో వెండి వస్తువులు, ఇత్తడి చెమ్మె, కానుకగా ఇచ్చారు. గురుస్వామి సతీష్‌నాయర్ చేతుల మీదుగా వీటిని స్వామి వారికి సమర్పించారు ఆలయ అధ్యక్షుడు గోలేపు చంద్రశేఖర్‌స్వామి, మోముల బసప్ప, రేటికల్ నందీశ్వర్, వెంకటేష్‌గౌడ్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## అందరికీ అందుబాటులో ఉంటా: ఎంపిటిసి లక్ష్మమ్మ

సీఎం రిలీఫ్ ఫండ్ చెకు ¿ను అందజేస్తున్న దృశ్యం

**యాచారం, జనవరి 05 ప్రభాతవార్త**
ఆపదలో ఉన్న వారందరికీ తాను అండగా ఉంటానని ఎంపీటీసీ తాండ్ర లక్ష్మమ్మ పేర్కొన్నారు. గురువారం మండలంలోని మొండి గౌరెల్లి గ్రామానికి చెందిన కుమ్మరి ప్రమీల అనారోగ్యంతో మూడు నెలల క్రితం ప్రైవేట్ ఆసుప త్రి బిల్లులతో సీఎం రిలీఫ్ ఫండ్‌కు ధరఖాస్తు చేయగా ప్రభుత్వం నుండి మంజూరైన రూ. 51 వేల చెక్కును ఉపసర్పంచ్ మేకల యాదగిరిరెడ్డితో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొప్పు భాష, మండల బిజెపి అధ్యక్షుడు తాండ్ర రవీందర్‌లకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు కుంటి పాండుయాదవ్, బిజెవైఎం జిల్లా మాజీ ఉపాధ్యక్షుడు ఎలిమినేటి శ్రీనివాస్‌రెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు మంగలి గఫూర్, వీరబొ మ్మల శ్రీనివాస్‌గుప్తా, కట్టెల నర్సింహ, కుంచారపు ప్రవీణ్‌రెడ్డి, బూత్ అధ్యక్షులు గుండాల వెంకటేష్, శెట్టిపల్లి శివకుమార్, కర్నాటి యాదయ్య, కర్నాటి నరేష్, గుడాల లింగం, కట్టెల లింగం, కుమ్మరి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి: డీఎంహెచ్‌వో శ్రీనివాస్

నారవల్లి పీహెచ్‌సీని పరిశీలిస్తున్న జిల్లా వైద్యాధికారి పి. శ్రీనివాస్ తదితరులు.

**ఘట్‌కేసర్ రూరల్, జనవరి 5, ప్రభాతవార్త:**
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాకాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా వైద్యా ఆరోగ్యశాఖాధికారి పుట్ల శ్రీనివాస్ అన్నారు. పోచారం మున్సిపల్ పరిధిలోని నారాపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం కంటి వెలుగు కార్యక్రమంపై వైద్య సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఆస్పత్రి డాక్టర్ ఎ. శోభ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా వైద్యాధికారి పాల్గొని మాట్లాడుతూ కంటి వెలుగు 2 కార్యక్రమాన్ని ప్రతి 18 సంవత్సరాలు నిండిన పౌరులకు అందేలా తగిన చర్యలు తీసుకోవాలని వైద్య సిబ్బందిని కోరారు. కంటి వెలుగు కార్యక్రమం విజయవంతం కావడంలో ఎఎన్ఎంల పాత్ర కీలకమని అన్నారు. అంతకు ముందు జిల్లా వైద్యాధికారి ఆస్పత్రిలో కలియతిరిగారు. ఆస్పత్రి ఓపీల రిజిస్టర్, ఎన్‌సి. ఎన్‌సీడీ రిజిస్టార్, ఆపరేషన్ థియేటర్ తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆస్పత్రి డాక్టర్ ఎ. శోభ, వైద్యా సిబ్బందితో పాటు ఎఎన్ఎంలు పాల్గొన్నారు.

## తూంకుంట మున్సిపాల్టీకి ఓడిఎఫ్ అవార్డు ప్రధానం

**శామీర్‌పేట, జనవరి 5, ప్రభాతవార్త**
తూంకుంట మున్సిపాల్టీకి ఓడిఎఫ్ అవార్డు ప్రధానం జరిగింది. గురువారం నగరంలోని ఎంసిహెచ్‌ఆర్‌డిలో మంత్రి కెటిఆర్, జిల్లా అదనపు కలెక్టర్ అభిషేక్ ఆగస్త్యల చేతుల మీదుగా తూంకుంట మున్సిపల్ కమిషనర్ జైతురామ్ అవార్డును అందుకున్నారు. శామీర్‌పేట మండలం తూంకుంట మున్సిపాల్టీకి ఆ అవార్డు ప్రధానం జరిగింది. పట్టణ ప్రగతి, ఓరియేంటేషన్ కార్యక్రమంలో తూంకుంట మున్సిపాల్టీకి ఓడిఎఫ్ అవార్డు దక్కింది. దీనిలో కమిషనర్,డైరక్టర్ సత్యనారాయణ, రీజనల్ డైరక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

తూంకుంట మున్సిపాల్టీకి ఓడిఎఫ్ అవార్డును మంత్రి కెటిఆర్, జిల్లా అదనపు కలెక్టర్ అభిషేక్ ఆగస్త్యల చేతుల మీదుగా అవార్డును అందుకున్న కమిషనర్ జైతురామ్‌నాయక్

## ఘనంగా ధనుర్మాసపూజలు..భక్తుల రద్దీ

**ఘట్‌కేసర్, జనవరి 5, ప్రభాతవార్త:**
ఘట్‌కేసర్ మండలం ఎదులాబాద్‌లోని శ్రీగోదాసమేతరంగమన్నార్ నాయక స్వామి దేవాలయంలో ధనుర్మాసపూజలు ఘనంగా జరుగుతున్నాయి. గత నెల 16 నుంచి ప్రారంభమైన నిత్య పూజలు ఈనెల 15 సంక్రాంతి వరకు జరుగనుండగా గ్రామస్తులు అధిక సంఖ్యలో వచ్చి పూజల్లో పాల్గొంటున్నారు. ధనుర్మాసం సందర్భంగా శ్రీవైష్ణవ సాంప్రదాయం ప్రకారం శ్రీవైష్ణవ తిరుమాలిగలలో స్వామి తిరువారదన కైంకర్యములు, నిత్యం అర్చన, తిరుప్పావైసేవా, తిరుపల్లాండ్ సేవా, శ్రీవిష్ణు సహస్ర నామ, తిరుప్పావై పారాయణం తదితర పూజలను ధర్మకర్తలు వైభవంగా నిర్వహిస్తున్నారు. ఎదులాబాద్ గ్రామస్తులే కాకుండా హైదరాబాద్ నుంచి భక్తులు విచ్చేసి గోదారంగనాయకస్వామిని దర్శించుకొని పూజలు జరుపుతున్నారు. ధనుర్మాసపూజల్లో భాగంగా ఈనెల 11న కుడారై ఉత్సవం, 12న అధ్యయనోత్సవం ప్రారంభం, 14న పరమ పదోత్సవం, 15న

ఎదులాబాద్‌లో ధనుర్మాసపూజలో పాల్గొన్న గ్రామస్తులు

ధనుర్మాసం ముగింపు, సంక్రాంతి సందర్భంగా శ్రీగోదాదేవి కళ్యాణోత్సవం, 16 న అభిషేకం నిర్వహించనున్నట్లు ఆలయ వంశపారంపర్య ధర్మకర్తలు తిరువడందం పోరెత్తి కుటుంబీకులు తెలిపారు.

## విద్యార్థినుల ఫొటోలు మార్ఫింగ్ చేసిన అగంతకులను శిక్షించాలి

### -వీబీఐటీ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి: ఎస్ఎఫ్ఐ

ఘట్‌కేసర్‌లో మాట్లాడుతున్న ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు సంతోష్

**ఘట్‌కేసర్, జనవరి 5, ప్రభాతవార్త:**
వీబీఐటీ కళాశాల విద్యార్థినుల పోటోలను మార్ఫింగ్ చేసి వేధిస్తున్న వారిని కఠినంగా శిక్షించాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేసింది. ఘట్‌కేసర్‌లోని ఎస్ఎఫ్ఐ కార్యాలయంలో గురువారం ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు రాథోడ్ సంతోష్ మాట్లాడుతూ ఘట్‌కేసర్ మండలం అవుషాపూర్‌లోని విజ్ఞాన భారతీ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థినులతో వాట్సప్ గ్రూపు క్రియేట్ చేసి అందులో విద్యార్థిని, విద్యార్థుల డీపీలను సేకరించి వారి పోటోలను మార్ఫింగ్ చేసి అసభ్యకరంగా పంపించారని తెలిపారు. వీబీఐటీ విద్యార్థినులను నూడ్ పోటోలతో వేధిస్తున్న ప్పటికి కళాశాల యాజమాన్యం పట్టించుకోకుండా వీరి జీవితాలతో ఆటలాడుకుంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. పేద, బడుగు వర్గాల తల్లిదండ్రులు వ్యయప్రయాసలను తట్టుకొని తమ పిల్లలను హాస్టల్‌లో ఉంచి చదివిస్తున్నారని వారు ఎన్నో ఆశలు పెట్టుకున్నారని పేర్కొన్నారు. హాస్టన్‌లో ఉంటున్న విద్యార్థినుల భవిష్యత్తుకు కళాశాల యాజమాన్యం భరోసా ఇవ్వకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం పోటోల మార్ఫింగ్‌కు పాల్పడిన దుండగులను వెంటనే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని, కళాశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని సంతోష్ డిమాండ్ చేశారు. ఈసమావేశంలో ఎస్ఎఫ్ఐ నాయకులు కిరణ్, శ్రీను, శ్రావణ్, భాను తదితరులు పాల్గొన్నారు.

## భగత్ సింగ్ క్రికెట్ టోర్నమెంట్‌ను విజయవంతం చేయాలి

**మొయినాబాద్, జనవరి 05, ప్రభాతవార్త :**
మొయినాబాద్ మండల పరిధిలోని ఎన్కేపల్లి గ్రామ శివారులో ఉన్న వన్ ఛాంపియన్ మైదానంలో మరియు న్యూ మెడిస్ మైదానంలో నిర్వహిస్తున్న భగత్ సింగ్ క్రికెట్ టోర్నమెంట్ ను సిపిఐ రాష్ట్ర సమితి సభ్యుడు పానుగంటి పర్వతాలు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్‌ను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. గురువారం టోర్నమెంట్‌కు సంబంధించిన కరపత్రాలను విద్యార్థి సంఘాల, యువజన సంఘాల నాయకులతో కలిసి పర్వతాలు విడుదల చేశారు, ఈ సందర్భంగా పర్వతాలు మాట్లాడుతూ జిల్లాలో ఉన్న క్రికెట్ క్రీడా అభిమానులు ఈ టోర్నమెంట్‌లో పాల్గొని ప్రతిభ కనబరచాలని ఆయన సూచించారు, క్రీడలు ఆరోగ్యాన్ని దేహదారుఢ్యాన్ని పెంపోందిస్తుందని, యువత క్రీడాలతో మంచి ఆయూ ఆరోగ్యాలు లభిస్తాయని తెలిపారు, యువకులు చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా క్రీడల్లో పాల్గొని తమ నైపుణ్యాన్ని పెంపోందించుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు కె. రామ్నాథ్, ప్రభులింగ్ ఎఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి నరకాంతి కుమార్, జిల్లా అధ్యక్షుడు పి శివకుమార్, సిపిఐ మండల కార్యదర్శి కె. శ్రీనివాస్ ఎఐవైఎఫ్ నాయకుడు జెట్టి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు,

## రైలు కిందపడి వృద్ధురాలు మృతి

**వికారాబాద్, జనవరి 05, ప్రభాతవార్త:**
రైలు కిందపడి ఓ వృద్ధురాలు మృతిచెందిన సంఘటన వికారాబాద్ రైల్వే పోలీస్‌స్టేషన్ పరిధిలో గురువారం చోటు చేసుకుంది. వికారాబాద్ ఎస్సై శేఖర్‌రెడ్డి తెలిపిన వివరాలిలా ఉన్నాయి. వికారాబాద్ మండలం గొట్టిముక్కుల గ్రామానికి చెందిన పాపమ్మ(70) నవాబుపేట్ మండలం చించల్‌పేట్‌లో ఉన్న బంధువుల వద్దకు వెళ్ళేందుకు వికారాబాద్ రైల్వే స్టేషన్ నుంచి ధన్నారం ఆటో స్టాండ్ కు బయల్దేరింది. ఈ క్రమంలో వికారాబాద్ రైల్వే స్టేషన్ ఆగిఉన్న గూడ్స్ రైలు కింద నుంచి దాటే ప్రయత్నం చేసింది. ఇంతలో గూడ్స్ రైలు కదలడంతో ప్రమాదవశాత్తు రైలు కిందపడి పాపమ్మ మృతిచెందింది. ఈ మేరకే పాపమ్మ మృతదేహాన్ని పోస్టుమార్టం నిర్వహించి మృతురాలి బంధువులకు అప్పగించినట్లు ఎస్ఐ శేఖర్‌రెడ్డి తెలిపారు. ప్రయాణికులు తొందరపాటు తనంతో ఆగిఉన్న రైలు కిందనుంచి దాటడం వంటివి చేయరాదని, రైల్వే స్టేషన్‌లో ఫుట్‌పాత్ బ్రిడ్జి ఉందని, దాన్ని సద్వినియోగం చేసుకుని సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని ఎస్ఐ శేఖర్‌రెడ్డి తెలిపారు. నిబంధనలు అతిక్రమిస్తే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.



చేవెళ్ల గ్రామానికి చేందిన దండు మల్లమ్మ పెంటయ్య మనుమరాలు దండు వేదశ్రీ పుట్టిన రోజు సందర్భంగా గురువారం శ్రీ వెంకట్వేర స్వామి దేవాలయం అభివృద్ధికి 1,01,1116 లక్ష ఒక్క వెయ్యి నుటవదహరు రూపాయలను పూజారీ శ్రీపాదు వంతులుకు అందజేస్తున్న దండు సత్యనారాయణ,లతగౌరీ దంపతులు (చేవెళ్ళ – ప్రభాతవార్త)

## మంత్రి చేతులమీదుగా ఓడిఎఫ్ సర్టిఫికెట్ అందుకున్న మున్సిపల్ కమిషనర్

**గజ్వేల్, జనవరి 5 (ప్రభాతవార్త):** కేంద్ర ప్రభుత్వం ప్రతి నగరాన్ని బహిరంగ మల, మూత్ర విసర్జన రహిత నగరాలుగా మార్చుటకు ప్రతి సంవత్సరం పోటీ నిర్వహించి ప్రజా మరుగుదొడ్లలో సదుపాయాలు, నిర్వ హణపై కేంద్ర బృందం ప్రత్యక్ష పరిశీలన ద్వారా ప్రజాభిప్రాయాలు తీసు కొని నగరాలకు వారి సదుపాయాల స్థాయిలను బట్టి సర్టిఫికెట్స్ ప్రధానం చేయడం జరుగుతుంది. అందులో భాగంగా గురువారం గజ్వేల్–ప్రజ్ఞా పూర్ మున్సిపాలిటీకి ఓడిఎఫ్ సర్టిఫికెట్ రావ డంతో వాటిని మున్సిపల్ శాఖ, ఐటి శాఖ మంత్రి కెటి.రామారావు చేతులమీదుగా అడిషనల్ కలెక్టర్ ముజామిల్‌ఖాన్, మున్సిపల్ కమిషనర్ ఎస్.విద్యాధర్‌కు అందజేశారు.

## విద్యారంగానికి ప్రభుత్వం పెద్దపీట

### జిల్లా పరిషత్ చైర్పర్సన్ రోజాశర్మ

**చిన్నకోడూరు, జనవరి 5, ప్రభాతవార్త :** దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణలో బిఆర్ఎస్ సర్కారు విద్య, వైద్య రంగాలకు పెద్ద పీట వేస్తుందని జిల్లా పరిషత్ చైర్మన్ వేలేటీ రోజాశర్మ అన్నారు. గురువారం చిన్నకోడూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి టీఎల్ఎం మేళాను అమె ప్రారంభించి మాట్లాడారు. పిల్లలు చదువును సులువుగా అభ్యసించేందుకు ఇలాంటి మేళాలు దోహదం చేస్తాయన్నారు. ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థుల్లో కనీస సామర్థ్యాలు పెంపొందించేందుకు ప్రభుత్వం తొలిమెట్టు కార్యక్రమం నిర్వహిస్తుందన్నారు. అనంతరం విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపిపి కూర మాణిక్యరెడ్డి, ఎంఈవో దేశిరెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ కనకరాజు, సర్పంచ్ కాముని ఉమేష్‌చంద్ర తదితరులు పాల్గొన్నారు.

### ప్రయోజనాన్ని అందించడమే లక్ష్యంగా అవకాశం

నాగారం జనవరి5 ప్రభాతవార్త : బిఎస్ఇ,ఎన్ఎస్ఇలలో నమోదైన ఈజి ట్రిప్ ప్లానర్ల్ లిమిటెడ్, అగ్రగామిగా ఉన్న ప్రయాణ సాంకేతిక వేదిక తన అత్యున్నత భాగస్వాముల కోసం ఏకైక ప్రత్యేక ఆహ్వాన కార్యక్రమంగా ఇఎంటిఫ్యామిలీని ప్రవేశపెట్టింది.తద్వారా ఈజ్‌మైట్రిప్ భాగస్వాములు ఇప్పుడు రిఫర్ చేయండి శాశ్వతంగా సంపాదించండి పథకంలో నమోదు కావచ్చు.రిఫరెన్స్ ద్వారా ఒక కొత్త యూజర్ ఈజ్‌మైట్రిప్ వెబ్‌సైట్ లేదా మొబైల్ అప్లికేషన్ ఉపయోగించి బుక్ చేసుకున్నప్పుడు,వారిని రిఫర్ చేసిన వారు ఒక ఏడాది కాలం బుకింగ్‌ల మీద ఉత్తేజకరమైన క్యాష్,బ్యాక్స్ పొందవచ్చు.ఈ ప్రయోజనాన్ని అందించడం కోసం బ్రాండ్ తన ప్రత్యేకమైన భాగస్వాముల శ్రేణికి ఇఎంటిఫ్యామిలీ ద్వారా అద్భుతమైన అవకాశాన్ని వివిధ ఆఫర్లను అందజేస్తున్నట్లు వెల్లడించింది.

## భూ కబ్జా ఆరోపణలో నిజం లేదు..బహిరంగ చర్చకు సిద్ధమే

**చిన్నకోడూరు, జనవరి 5, ప్రభాతవార్త :** మండల పరిధిలోని చర్లఅంకిరెడ్డిపల్లి ఉప సర్పంచ్ జెల్లా రవీందర్ 5 ఎకరాల భూమిని కబ్జా చేశారని చేసిన ఆరోపణలలో ఎలాంటి వాస్తవం లేదని బహిరంగ చర్చకు సిద్ధంగా ఉన్నానని అవసరమైతే అత్మహత్య చేసుకుంటానని బిఆర్ఎస్ నాయకులు, ఎఎంసి చైర్మన్ కొండం వనితరవీందర్‌రెడ్డి తెలిపారు. గురువారం మండల పరిధిలోని చర్లఅంకిరెడ్డిపల్లి గ్రామంలో బిఆర్ఎస్ నాయకులు, గ్రామస్తులతో కలిసి ఆయన విలేకరులతో మాట్లాడారు. రాజకీయ ఎదుగుదలను చూసి ఓర్వలేకే భూమి కబ్జా చేశారని ఆరోపణలు చేయడం సరికాదన్నారు. గ్రామస్తుల సహకారంతో బహిరంగ చర్చకు సిద్ధంగా ఉన్నానని తెలిపారు. మంత్రి హరీష్‌రావు సహకారంతో గ్రామంలో గూడులేని పేదలకు డబుల్ బెడ్ రూం ఇండ్లు కట్టించడం జరిగిందన్నారు. గ్రామంలో రూ.8 కోట్ల అభివృద్ధి జరిగితే ఉప సర్పంచ్ జెల్లా రవీందర్ కళ్లు లేని కబోదిలాగా గ్రామంలో అభివృద్ధి జరగలేదని వ్యాఖ్యాలు చేయడం సిగ్గుచేటన్నారు. గ్రామంలో భూమి లేని పేదలు దరఖాస్తు పెట్టుకుంటే 2013వ సంవత్సరంలో రాష్ట్ర ప్రభుత్వం సర్వేసంబరు 216లో 18 మందికి పట్టాలు పంపిణీ చేసిందన్నారు. అందులో భాగంగానే వనితకు ఎకరం పట్టా అందించారన్నారు. మంత్రి హరీష్‌రావుపై తప్పుడు అరోపణలు చేస్తే చూస్తూ ఉరుకోమని హెచ్చరించారు. అర్థం, పర్థం లేకుండా అరోపణలు చేస్తే చట్ట పరంగా చర్యలు తీసుంటమన్నారు. సమావేశంలో బిఆర్ఎస్ నాయకులు రాజబోయిన శ్రీనివాస్, గాలిపెల్లి లక్ష్మణ్, రాగి నాగరాజు, శ్రీనివాస్, అగారెడ్డి, మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## బస్సు సౌకర్యం కల్పించాలంటూ ధర్నా

**నర్సాపూర్, జనవరి 5, ప్రభాతవార్త:** విద్యార్థులకు బస్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేస్తు గురువారం నర్సాపూర్ బస్‌డిపో ఎదుట ఎబివిపి కార్యకర్తలు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎబివిపి నాయకులు అక్షయ్‌గౌడ్, రాహుల్‌గౌడ్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి రోడ్డుకు అడ్డంగా భైఠాయించి నినాదాలు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ నర్సాపూర్ నుండి గుమ్మడిదల, నల్లవల్లి గ్రామాలకు బస్ సౌకర్యం లేక విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. అంతేగాక ఇతర గ్రామాలకు బస్ సౌకర్యం కల్పించాలని వారు డిమాండ్ చేశారు. సిఐ షేక్ లాల్ మదార్ జోక్యం చేసుకొని విద్యార్థులను నచ్చజెప్పి డిపో మేనేజర్‌తో మాట్లాడిస్తానని చెప్పడంతో వారి ధర్నాను విరమించారు. డిపో మేనేజర్ నరేందర్ మాట్లాడుతూ బస్ సౌకర్యం లేని గ్రామాల్లో రూట్ సర్వేను నిర్వహించి విద్యార్థులకు అనుగుణంగా బస్ సౌకర్యం కల్పిస్తామన్నారు. అదేవిదంగా సోమవారం వరకు గుమ్మడిదల, నల్లవల్లి గ్రామాల్లో రూట్ సర్వేను చేసి బస్ సౌకర్యం కల్పిస్తానని ఆయన హామీ ఇచ్చారు. దీంతో ఎబివిపి కార్యకర్తలు ధర్నా విరమించారు. ఈ కార్యక్రమంలో సుజిత్‌రెడ్డి, సాయిరాం, వరుణ్, కార్తీక్, నందు, వేణు తదితరులు పాల్గొన్నారు.

## ఆపదలో అండగా నిలుస్తున్న ఎంపి

**తొగుట, జనవరి 5, ప్రభాతవార్త :** అపదలో పేదలకు మెడక్ ఎంపి, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు కొత్త ప్రభాకర్‌రెడ్డి అండగా నిలుస్తూ అదుకుంటున్నారని పిఎసిఎస్ చైర్మన్ కన్నయ్యగారి హరికృష్ణరెడ్డి అన్నారు. మండల పరిధిలోని గుడికందులకు చెందిన కొల్పుల బాలలక్ష్మి అనారోగ్యంతో బాధపడుతూ హైదారాబాద్‌లోని నిమ్స్ అసుపత్రిలో చికిత్స పొందుతుంది. వైద్య సహాయం కోసం ఎంపి దృష్టికి తీసుకెళ్లగా స్పందించి సిఎం సహాయ నిధి నుంచి రూ. లక్ష 50 వేల ఎల్ఓసీ మంజూరు చేయించారని తెలిపారు. గురువారం సర్పంచ్ గంగనిగళ్ల మల్లయ్యతో కలిసి ఎల్ఓసిని బాధితురాలికి అందించారు. ఎల్ఓసి మంజూరు చేయించిన ఎంపికి అయన కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ఇటీవల అనారోగ్యంతో మరణించిన దావుల గళ్ల రామవ్వ కుటుంబాన్ని పరామర్శించి అర్థిక సహాయం అందించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు రమేష్‌గౌడ్, శ్యామల ఎల్లం, గ్రామ పార్టీ అధ్యక్షులు పులి రాజు,నాయకులు బంగారుగళ్ల ఈశ్వర్, మల్లయ్య, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

### నాయకత్వాన్ని మరింత శక్తివంతం చేయనుంది

శామీర్‌పేట జనవరి5,ప్రభాతవార్త : అతివేగంగా పెరుగుతున్న కారు తయారి దారు కియా ఇండియా రాబోయే ఆటో ఎక్స్ పో 2023లో ప్రయాణం భవిష్యత్తును చూపించడానికి సిద్ధంగా ఉంది ఆటోమొబైల్‌లో నవ్యతను ప్రతిబింబించడానికి అభివృద్ధి చేయబడిన మరియు రూపొందించబడిన బ్రాండ్ తమ కాన్సెప్ట్ ఈవీని ప్రదర్శిస్తుంది.కియా కాన్సెప్ట్‌తో పాటు దేశంలో తమ ఆర్‌వి నాయకత్వాన్ని మరింత శక్తివంతం చేయడానికి ద్విచక్ర ఆటోమోటివ్ ఆర్బాటంలో ప్రత్యేకమైన ప్రయాణ పరిష్కారాలను మరియు పెద్ద ఆర్ వి కేవ 4ను కూడా విడుల చేస్తుంది.పెవిలియన్‌లో ప్రత్యేకమైన విభాగం ద్వారా సందర్శకులు కియా ఇండియా వారి గొప్ప ప్రయాణాన్ని చూడవచ్చు.

### హిందూ దేవతలపై అనుచిత వ్యాఖ్యలు చేసినవారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

**పెద్దశంకరంపేట, జనవరి5 ప్రభాతవార్త:** హిందూ దేవతలపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో గురువారం సరస్వతి దేవి విగ్రహానికి పాలాభిషేకంతో పాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా బ్రాహ్మణ సమాజం సేవా సంస్థ అధ్యక్షులు రామచంద్రాచారి, మండల బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు క్రిష్ణశర్మ, అర్చక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు గుడి చంద్రశేఖర్‌లు మాట్లాడుతూ ఇటీవలే అయ్యప్పపై బైరి నరేష్, సరస్వతి దేవిపై రేంజర్ల రాజేష్‌లు హిందువుల మనోభావాలు దెబ్బతీసే విధంగా నాస్తికత్వం పేరుతో అనుచిత వ్యాఖ్యలు చేశారని, వీరిపై వెంటనే ప్రభుత్వం పీడీ యాక్ట్ నమోదు చేసి చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం బాధ్యులు రాజేశ్వరరావు, గుడి సంతోష్, డాక్టర్ ఫణిందర్, రంగన్న, గుడి రామన్న, వెంకటగిరి, అనంతరాజ్, ఉన్నారు.

## పోతంశెట్టిపల్లిలో ప్రజల వద్దకే ఆర్టీసీ

**కొల్చారం, జనవరి 5 ప్రభాతవార్త:** మండల పరిధిలోని పోతంశెట్టిపల్లి గ్రామ పంచాయతీలో గురువారం ప్రజల వద్దకే ఆర్టీసీలో కార్యక్రమంలో భాగంగా మెదక్ డిపో ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా డీవీఎం దైవాదీనం, డీఎం రవిచందర్‌లు మాట్లాడుతూ ఆర్టీసీ అందిస్తున్న పథకాలను వివరించారు. వికలాంగులకు, విద్యార్థులకు బస్ పాస్ సౌకర్యాలు, శుభకార్యాలకు తక్కువ ధరలకే బస్సులను అద్దెకు ఇస్తున్నామన్నారు. ఈ సందర్భంగా పోతంశెట్టిపల్లి గ్రామస్థులు మెదక్ నుండి కొంగోడ్, జలాల్‌పూర్‌ల మీదుగా వెల్దుర్తి వరకు బస్సును పునరుద్ధరించాలని డీవీఎం దైవాదీనం, డీఎం రవిచందర్‌లకు వినతిపత్రం అందజేశారు. డీవీఎం దైవాదీనం, డీఎం రవిచందర్‌లు సానుకూలంగా స్పందించి పునరుద్ధరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచి గడ్డమీది నాగరాణి నర్సింలు, ఏడుపాయల డైరెక్టర్ యాదాగౌడ్ పాల్గొన్నారు.

## పోచారం పురపాలక సంఘానికి 2022 2023 సంవత్సరానికి ఓడీఎఫ్ అవార్డు ప్రధానం

.రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ చేతుల మీదుగా పోచారం పురపాలక సంఘానికి 2022 2023 సంవత్సరానికి ఓడీఎఫ్ అవార్డు అందుకుంటున్న కమిషనర్ సురేశ్.

**ఘట్‌కేసర్ రూరల్, జనవరి 5, ప్రభాతవార్త:**
పోచారం పురపాలక సంఘానికి 2022 2023 సంవత్సరానికిగాను ఓడీఎఫ్ అవార్డు మంత్రి కేటీఆర్ చేతుల మీదుగా అందుకున్నట్లు మున్సిపల్ కమిషనర్ ఎ. సురేశ్ తెలిపారు. నగరంలోని మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ భవన్‌లో గురువారం జరిగిన కార్యక్రమంలో పోచారం పురపాలక సంఘానికి ఓడీఎఫ్ అవార్డు లభించినట్లు తెలిపారు. ఈ అవార్డును రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి కె. తారకరామరావు చేతుల మీదుగా మున్సిపల్ కమిషనర్ అర్ర సురేశ్‌కు అందజేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ మున్సిపల్ చైర్మన్ బి. కొండల్ రెడ్డి, వైస్ చైర్మన్ రెడ్యా నాయక్‌తో పాటు పాలకవర్గం సభ్యులు, మున్సిపల్ సిబ్బంది సహకారంతో ఈ ఆవార్డు లభించిందని అన్నారు.

## గుండ్లపోచ

## పాఠశాల భవన నిర్మాణ పనులు ప్రారంభం

స్లాబు పనులు ప్రారంభిస్తున్న సర్పంచ్ శివమౌళి

**జిల్లెడు చౌదరిగూడ, జనవరి 05,(ప్రభాతవార్త):**
జిల్లెడు చౌదరిగూడ మండలంలోని చేగిరెడ్డి ఘనాపూర్ గ్రామంలో గురువారం నూతన పాఠశాల భవన నిర్మాణ పనులను సర్పంచ్ శివమౌళి ప్రారంబించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన ఊరు మన బడి కార్యక్రమంలో భాగంగా గ్రామానికి నూతన పాఠశాల భవనం మంజురు అయినట్లు ఆయన తెలిపారు. భవన నిర్మాణ పనుల్లో ప్రస్తుతం స్లాబు పనులు జరుగుతున్నట్లు ఆయన తెలిపారు. గ్రామంలోని పేద విద్యార్థుల కోసం ప్రభుత్వం మన ఊరు మన బడి కార్యక్రమం ద్వార నాణ్యమైన విద్యను అందిస్తున్నట్లు వివరించారు. ఇందులో భాగంగానే గ్రామంలో నూతన పాఠశాల భవనంను ప్రభుత్వం మంజురు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రాములు, పాఠశాల నిర్వహాన కమిటీ చైర్మన్ ఇబ్రహిం, మంగమ్మ, సుబాన్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, సాయన్న, నర్సింహులు, రాజు, రాంచంద్రయ్య, మహెందర్ తదితరులు పాల్గొన్నారు.

## హెల్ప్‌లైన్ సేవాసంస్థ సభ్యుడిగా ఎర్రగుంట చంద్రశేఖర్ రెడ్డి

**నందిగామ జనవరి5,ప్రభాతవార్త :**
నందిగామ మండలం మామిడి పల్లి గ్రామానికి చెందిన ఎర్రగుంట చంద్రశేఖర్ రెడ్డి ప్రముఖ స్వచ్ఛంద సంస్థ హెల్ప్‌లైన్ సేవా సంస్థ సభ్యుడిగా నియమితులైయ్యారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ...మానవసేవయే మాధవసేవగా ఎంచుకొని స్వచ్ఛంద సేవా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. ఆపద సమయంలో ఎంతోమంది ఆభాగ్యులకు సేవలందించి పునర్జన్మప్రసాదించినట్లు చెప్పారు. హెల్ప్‌లైన్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు మహ్మద్ అప్రఫ్ హుస్సేన్ నేతృత్వంలో సమాజాభివృద్ధికి కంకణం కట్టుకున్నట్లు ఆనందం వ్యక్తం చేశారు. వృద్ధులకు ఆసరగా నిలవడం, ఆనాథలాను ఆదరించడం, ఆసుపత్రులో రోగులకు, గర్భిణీస్త్రీలకు, చిన్నారులకు పండ్లు పంపిణీ చేయడం చదువుల్లో ప్రతిభ ఉండి ఆర్థికంగా వెనకబడిన విద్యార్థులకు చేయూతనందిస్తున్నట్లు నిరుపేదలకు సేవలందించడంలో సంతృప్తి నిస్తుందని స్పష్టం చేశారు.

## కొత్త బస్సును వేయండి : చైర్మన్ చంద్రారెడ్డి

**-డిపో మేనేజర్‌కు కౌన్సిలర్ వినతి**

**నాగారం జనవరి5,ప్రభాతవార్త :**
నాగారం మున్సిపాలిటీ పరిధిలోని ప్రజలకు బస్సు సౌకర్యం లేక ఇబ్బందులకు గురి అవుతున్నారని మున్సిపల్ చైర్మన్ కౌకుంట్ల చంద్రారెడ్డి ఆధ్వర్యంలో స్థానిక కౌన్సిలర్ గురువారం కుషాయిగూడ బస్సు డిపో మేనేజర్ చంద్రకాంత్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ...గతంలో సికింద్రాబాద్ నాగారం శిల్పానగర్ వయా సత్యనారాయణ కాలనీ నుండి ఇంద్రమ్మ గృహకల్ప 15హెచ్ /1జి వరకు నడిపిన బస్సును మరల పునరావృత్తం చేయాలని ఆర్టిసి ఎండిని కోరారు. మున్సిపాలిటీని 5,6వ వార్డులలో సుమారు పది కాలనీలో 4పాఠవాల విద్యార్థులు ముఖ్యంగా గర్భిణి స్త్రీలు, వృద్ధులు వికలాంగులు మెయిన్ రోడ్డుకు 3 కిలోమీటర్ల నడవాలంటే నానా ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని ఆర్టిసి అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ మల్లేష్ యాదవ్, స్థానిక కౌన్సిలర్ అన్నం రాజు లావణ్య శ్రీనివాస్, కౌకుంట్ల అనంత రెడ్డి, డిప్యూటీ మేనేజర్ శ్రీనివాస్, లక్ష్మీశర్మ, ఆర్టిసి అధికారులు పాల్గొన్నారు.

## బీటి రోడ్డు నిర్మాణం హర్షనీయం

రోడ్డు పనులు పరిశీలిస్తున్న మండల నాయకులు

**జిల్లెడు చౌదరిగూడ, జనవరి 5,(ప్రభాతవార్త):**
జిల్లెడు చౌదరిగూడ మండలంలోని లాల్‌పహాడ్ నుంచి చలివేంద్రంపల్లి వరకు రీ బీటి పనులు చేపట్టినందుకు మండల బీఆర్ఎస్ నాయకులు హార్షం వ్యక్తం చేశారు. గురువారం లాల్‌పహాడ్ నుంచి చలివేంద్రంపల్లి వరకు రీ బీటి పనులు ప్రారంభం అయ్యాయి. ఈ సందర్భంగా మండల నాయకులు పనులు పరిశీలించి మాట్లాడారు. 8కోట్ల వ్యయంతో రీ బీటి పనులు మంజురు చేయించినందుకు ఎమ్మెల్యే అంజయ్యయాదవ్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ డైరెక్టర్ జబ్బార్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు హాఫీజ్, పడకంటి వెంకటేష్, గోపాల్‌రెడ్డి, ఇస్మాయిల్, తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప ఆలయానికి విరాళం

**శంకర్‌పల్లి, జనవరి 5, ప్రభాతవార్త :**
శంకర్‌పల్లి మున్సిపాలిటీలో భక్తుల కొంగుబంగారంగా నిలుస్తూ కోరిన వారికి వరాలు ఇస్తున్న నిర్మాణ దశలో ఉన్న అయ్యప్ప దేవాలయానికి శంకర్‌పల్లికి చెందిన ప్రముఖ న్యాయవాధులు ఉపేందర్‌రెడ్డి, ముబారక్ పూర్ సర్పంచ్ ముకుంద్‌రెడ్డి రూ.1లక్ష చొప్పున ఆలయ అధ్యక్షులు సాత ఆత్మలింగంకు అందజేశారు. ఈసందర్భంగా శంకర్‌పల్లి మాజీ సర్పంచ్, వీరశైవ సంఘం గౌరవ అధ్యక్షులు అయ్యప్ప ఆలయ అధ్యక్షులు సాత ఆత్మలింగం మాట్లాడుతూ.... ఆలయ నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయన్నారు. తొందరలోనే విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాన్ని జరిపిస్తామని ఇటువంటి ఆలయం తెలంగాణ రాష్ట్రంలో ఎక్కడా లేనివిధంగా అంగరంగ వైభవంగా నిర్మిస్తున్నామని దాతలు ముందుకు వచ్చి సహకరించాలని, చందాలు ఇచ్చి దాతలకు అయ్యప్ప స్వామి కరుణాకటాక్షలు కలగాలని, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని స్వామివారిని వేడుకుంటున్నామన్నారు. ఈకార్యక్రమంలో పాండురంగారెడ్డి, శ్రీనివాస్, సుధాకర్, జంగయ్య, న్యాయవాది విశ్వేశ్వర్ తదితరులు ఉన్నారు.

ఆలయ అధ్యక్షులు ఆత్మలింగంకు విరాళాలు అందజేస్తున్న దాతలు

# గ్రామీణ స్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేద్దాం

**- బీజేపీ షాద్‌నగర్ నియోజకవర్గ పాలక్ జిట్టా బాలకృష్ణరెడ్డి**

**షాద్‌నగర్, జనవరి 5, (ప్రభాతవార్త) :**
గ్రామీణ స్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేద్దామని, అందుకు సామాన్య కార్యకర్త నుంచి అగ్ర నాయకుల వరకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని బీజేపీ షాద్‌నగర్ నియోజకవర్గ పాలక్ జిట్టా బాలకృష్ణరెడ్డి పిలుపునిచ్చారు. గురువారం పట్టణంలోని బీజేపీ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ శక్తికేంద్రం ఇంఛార్జీల ముఖ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా పాలక్ జిట్టా బాలకృష్ణరెడ్డి హాజరై కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగిస్తూ... రాష్ట్రంలో బీజేపీ పార్టీ అధికారంలోకి రావడానికి మిషన్ 90 ప్రారంభం అయ్యిందని, తెలంగాణ లో అధికారమే లక్ష్యంగా పోలింగ్ బూత్‌లు పటిష్టం చేస్తూ గ్రామీణ స్థాయిలో పార్టీని పటిష్టం చేస్తూ బీజేపీ పార్టీ సిద్దాంతాలను ప్రజలకు తెలియజేయాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రతి గ్రామంలో ప్రధాన మంత్రి నరేంద్రమోడీ అందజేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాల్సిన బాధ్యత ప్రతి బీజేపీ పార్టీ నాయకులపై, కార్యకర్తలపై ఉందని ఆయన గుర్తు చేశారు. రేపు బీజేపీ పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా తెలంగాణలోని 119 నియోజకవర్గాలలో మహా సమ్మెళన వర్చువల్ ద్వార సమావేశం నిర్వహిస్తున్నామని, ఈ కార్యక్రమంలో షాద్‌నగర్ నియోజకవర్గంలో బూత్‌స్థాయి నాయకులు సహితం పాల్గొనాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నియోజకవర్గ ఇంఛార్జీ ఇంఛార్జీ శ్రీవర్ధన్‌రెడ్డి, సీనియర్ నాయకుడు రంగయ్యగౌడ్,, వెంకటేష్‌గుప్త, మిథున్‌రెడ్డి, పాతపల్లి కృష్ణారెడ్డి, డాక్టర్ విజయ్ కుమార్, పాలమూరు విష్ణువర్ధన్‌రెడ్డి, దేపల్లి ఆశోక్‌గౌడ్, వివిధ మండలాల నాయకులు, శక్తికేంద్రాల ఇంచార్జీలు తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న బాలకృష్ణరెడ్డి

# పేద విద్యార్థులపై కపట ప్రేమ

**-కొలతలు లేకుండా కుట్టిన టైలర్‌లు**

**-నాసిరకం బట్టలు పంపిణీ చేసిన ప్రభుత్వం**

**-స్వేరో స్టూడెంట్ యూనియన్ రంగారెడ్డి అధ్యక్షుడు ప్రభాస్**

నాసిరకం బట్టలు కుట్టించిన ప్రభుత్వం ,వెనుకోగానే చినిగిపోయిన జెబు

**చేవెళ్ళ,జనవరి 5,ప్రభాతవార్త**
ప్రభుత్వం పేవ విద్యార్థులపై కపట ప్రేమను చూపుతుందని, కొలతలు లేకుండా టైలర్‌లు కట్టడంతో విద్యార్థులుకు సరిపోవడంలేదని స్వేరో స్టూడెంట్ యూనియన్ రంగారెడ్డి అధ్యక్షుడు ప్రభాస్ ఆరోపించారు. గురువారం చేవెళ్లలో విలేకరుల సమావేశంలో స్వేరో స్టూడెంట్ యూనియన్ రంగారెడ్డి అధ్యక్షుడు ప్రభాస్ మాట్లాడుతూ నాసిరం బట్టలు పంపిణీ చేసిన ప్రభుత్వం చేతులు దులుపుకున్నదన్నారు. ఇప్పటి వరకు బట్టలు ఇవ్వకపోవడంతో విద్యార్థులు సివిల్ బట్టలపైనే పాఠశాలలకు వెళుతున్నారన్నారు. జూన్ 12న పాఠశాలలు ప్రారంభమైన ఆగస్టులో యూనిఫాంలను విద్యార్థులకు అందజేశారని, కొలతలు లేని యూనిఫాంలను ఇవ్వడంతో వెసుకోలేక పోతున్నారన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులను చులకనగా చూస్తున్నారన్నారు. ప్రభుత్వం అందించిన యూనిఫాం వెసుకోగానే చినిగిపోతుందన్నారు. నాసిరం బట్టలతో కుట్టడం గుండీలు, జిప్పులు క్వాలిటి వాడకపోవడంల మూలంగా విద్యార్థులు వెసుకోవాలంటే సిగ్గుపడుతున్నారన్నారు. ఇష్టాను సారంగా కుట్టడంతో సైజులు సరిపోకపోవడంతో విద్యార్థులు అనేక ఇబ్బందులుపడుతున్నారన్నారు. నాసిరం బట్టలను పంపిణీ చేయకుంటే పెద్ద ఎత్తున అందోళనలు ఉధృతం చేస్తామని స్వేరో స్టూడెంట్ యూనియన్ రంగారెడ్డి అధ్యక్షుడు ప్రభాస్ అన్నారు.

## లింగరావుపల్లిలో కెవిపిఎస్ నూతన గ్రామ కమిటీ ఎన్నిక

**తలకొండపల్లి జనవరి5,ప్రభాతవార్త :**
తలకొండపల్లి మండల పరిధిలోని లింగరావుపల్లి గ్రామంలో కుల వివక్ష వ్యతిరేఖ పోరాట సంఘం (కెవిపిఎస్) ఆధ్వర్యంలో వల్లింపుల యాదయ్య అధ్యక్షతన సమావేశమై 27మంది కూడిని నూతన నూతన గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు దుబ్బ చెన్నయ్య హాజరై మాట్లాడుతూ...రాష్ట్ర ప్రభుత్వం భూమిలేని దళితులందరికి మూడెకరాల భూమి ఇవ్వాలని ఇళ్ల స్థలం ఉండి ఇండ్లు లేనటువంటి వారికి తక్షణమే ఐదు లక్షలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. అదే విధంగా అర్హులైన ప్రతి లబ్ధిదారునికి ప్రతి కుటుంబానికి దళిత బంధు 10 లక్షలు మంజూరు చేయాలని తెలిపారు. దళితల పట్ల ,మహిళల పట్ల జరుగుతున్నటువంటి దాడులను ఖండిస్తూ, రాబోయే కాలంలో కెవిపిఎస్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. నూతన అధ్యక్షడిగా బండగాల కృష్ణయ్య, కార్యదర్శిగా టేకూరి కుమార్, ఉపాధ్యక్షుడిగా మాల శేఖర్, కాల అశోక్, సహాయ కార్యదర్శిగా యాదయ్య, రాములమ్మ, సలహాదారులుగా చిన్న తిరుపతయ్య, చంద్రయ్య, రామచంద్రయ్య, రాములు సభ్యులుగా బండగళ్ల పెద్ద తిరుపతయ్య, బొచ్చుపల్లి వెంకటయ్య, మల్లేష్ యాదవ్, శ్రీను, బొచ్చుపల్లి రాములు, తదితరులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల సమన్వయ కన్వీనర్ గుమ్మడి కురుమయ్య, తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలకు 10వేల విరాళం ఇచ్చిన గోపాల్

**కొందుర్గు, జనవరి 5, (ప్రభాతవార్త) :**
స్థానిక బాలికల పాఠశాల ప్రాథమికోన్నత పాఠశాలకు గురువారం ఎంపీపీ తనయుడు పోతురాజు గోపాల్ 10 వేల రూపాయలను విరాళంగా ఇంఛార్జీ ప్రధానోపాధ్యాయులు ఉషశ్రీకి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... విద్యావాలంటీర్ వేతనం కోసం ఈ డబ్బులను విరాళంగా ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శివలింగమ్మ, స్వాతి తదితరులు పాల్గొన్నారు.

## అనిల్ కుటుంబానికి పరామర్శ

**తలకొండపల్లి జనవరి5,ప్రభాతవార్త :** తలకొండపల్లి మండల పరిధిలోని గట్టుఇప్పలపల్లి గ్రామంలో ప్రమాదవశాత్తు కరెంట్ షాక్ కొట్టి చనిపోయిన అనిల్ కుటుంబాన్ని పలువురు నాయకులు పరామర్శించి మనోధైర్యం చెప్పారు. ఇటివల రోడ్డు ప్రమాదంలో మరణించిన హబిబ్ కుటుంబాన్ని కూడా పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. బాధితులను పరామర్శించిన వారిలో వైఎస్ఆర్‌టిపి గ్రామ అధ్యక్షుడు జగన్ అనిల్ ,దేవేందర్, మహేష్, రాములు, గోపాల్, మహేష్, ఉన్నారు.

## బిజెపి బూత్ స్థాయి నుండి బలోపేతం చేద్దాం

సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎంపీ జితేందర్‌రెడ్డి

**షాబాద్, జనవరి 5, ప్రభాతవార్త :**
బీజేపీపీ బూత్ స్థాయి నుండి బలోపేతం చేద్దామని మాజీ ఎంపీ జితేందర్‌రెడ్డి తెలిపారు. గురువారం షాబాద్ మండల కేంద్రంలో మాజీ ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, అసెంబ్లీ ఇంచార్జీ కంజర్ల ప్రకాష్‌తో కలిసి మండల కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... రాబోయే ఎన్నికల్లో బీజేపీను బలోపేతం చేసి అధికారాన్ని చేపడుదామన్నారు. ప్రతి గ్రామంలో బూత్ స్థాయి నుండి బలోపేతమే లక్ష్యంగా పనిచేద్దామన్నారు. కేంద్రంలో అధికారంలోకి వచ్చినప్పటి నుండి ఇప్పటి వరకు ఒక్క స్కాం కూడా జరగలేదన్నారు. తెలంగాణలో బీజేపీతోనే అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు జంగారెడ్డి, మండల అధ్యక్షుడు కిరణ్, నాయకులు రవీందర్‌రెడ్డి, రాము, మహేందర్‌రెడ్డి, రవీందర్‌గౌడ్, మహేశ్ తదితరులు ఉన్నారు.

చేవెళ్ల మండలంలోని వివిధ కళాశాల విద్యార్థులకు నూతన సంవత్సర గ్రీటింగ్స్ కార్డులను గురువారం అందజేస్తున్న ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ అధ్యక్షుడు అరుణ్‌కుమార్, కార్యదర్శి శ్రీనివాస్‌లు (చేవెళ్ళ - ప్రభాతవార్త)

## తండ్రి కాళ్లు నరికిన తనయుడికి ఏడేళ్ల జైలు శిక్ష

**-రూ. 5 వేల జరిమానా**

**యాచారం, జనవరి 05 ప్రభాతవార్త**
భూ తగాదాలతో తండ్రి కాళ్లు నరికిన తనయుడికి ఏడేళ్ల కఠిన కారాగార శిక్షతో పాటు రూ. 5 వేల జరిమానా విధించిన సంఘటన యాచారం పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం చోటుచేసుకుంది. ఇబ్రహీంపట్నం కోర్టు జడ్జి శిక్ష ఖరారు చేసినట్లు సీఐ లింగయ్య పేర్కొన్నారు. మండల పరిధిలోని తాడిపర్తి గ్రామానికి చెందిన మొగులమోని పర్వతాలకు ముగ్గురు అన్నాదమ్ములు, ఒక అక్క ఉన్నారు. భూ తగాదాలతో విసిగిపోయిన పర్వతాలు గత కొన్ని నెలల క్రితం తండ్రి కాళ్లను గొడ్డలితో నరికేశాడు. కేసు నమోదు చేసుకున్న నాటి పోలీసులు దర్యాప్తు చేపట్టి కేసు కోర్టులో హాజరుపరిచారు. కోర్టు శిక్షను ఖరారు చేసిన అనంతరం నిందితున్ని చర్లపల్లి జైలుకు పంపించినట్లు తెలిపారు.

## వైభవంగా అయ్యప్ప ఇరుముడి పడిపూజ

**-హాజరైన బూర నర్సయ్య, బాబూమోహన్**

పూజా కార్యక్రమంలో పాల్గొన్న బాబూమోహన్, కొప్పు భాష, స్వాములు, భక్తులు

**యాచారం, జనవరి 05 ప్రభాతవార్త**
మండల కేంద్రంలోని అయ్యప్ప సన్నిధానంలో గురువారం బిజెపి రాష్ట్ర నాయకులు గురుస్వామి కొప్పు భాష ఆధ్వర్యంలో వైభవంగా అయ్యప్ప స్వామి ఇరుముడి పూజను ఘనంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఇరుముడి పూజా కార్యక్రమానికి కులమత రాజకీయాలకతీతంగా మండలంలోని సుమారు అన్ని గ్రామాల ప్రజలు, భక్తులు హాజరై పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. జంగిరెడ్డి కళాబృందం అయ్యప్ప స్వామి పాటలతో మంత్రముగ్ధులైనారు. భారీ సంఖ్యలో ప్రజలు, భక్తులు పాల్గొని అన్నప్రసాదాలను స్వీకరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ ఎంపి బూర నర్సయ్యగౌడ్, మాజీ ఎమ్మెల్యే బాబూమోహన్, ఎంపిపి కొప్పు సుకన్య భాష, తహసీల్దార్ సుచరిత, ఎంపీడీవో విజయలక్ష్మి, ఎంపీవో ఉమారాణి, సూపరింటెండెంట్ శైలజ పాల్గొన్నారు. మండల కేంద్రంలోని సాగర్ రహదారిపై స్వామి వారి ఊరేగింపు కార్యక్రమం బ్రహ్మాండంగా నిర్వహించారు.

## యువత స్వయం ఉపాధి రంగాల్లో రాణించాలి

**-విద్య, వైద్యం, ఉపాధి రంగాల అభివృద్ధికి ఐక్యత ఫౌండేషన్ కృషి**

**-ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, ఎన్ఆర్ఐ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి**

**కడ్తాల్, జనవరి 5, ప్రభాతవార్త:**
గ్రామీణ, పట్టణ ప్రజలకు మెరుగైన విద్య, వైద్యం, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడమే ఐక్యత ఫౌండేషన్ లక్ష్యమని ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, ఎన్ఆర్ఐ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం కడ్తాల్ మండల కేంద్రంలోని గూడురు కేశవరెడ్డి ఫంక్షన్ హాల్‌లో ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిరుద్యోగ వాణి-ఐక్యత భరోసా అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కల్వకుర్తి నియోజకవర్గంలోని పలు మండలాలకు చెందిన యువతీ, యువకులు 500మందికి పైగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, ఎన్ఆర్ఐ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి మాట్లాడుతూ నిరుద్యోగ సమస్యను రూపుమాపేందుకు ఐక్యమత్యంగా ముందుకు సాగాల్సిన అవశ్యకత ఎంతైన ఉంటుందన్నారు. యువతీ, యువకులు ప్రభుత్వాలపై ఆధారపడకుండా స్వయం ఉపాధి రంగాల్లో రాణించేందుకు కృషి చేయాల్సిన అవశ్యకత ఎంతైన ఉందన్నారు. రానున్న రోజుల్లో ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో యువతకు వృత్తి నైపుణ్య శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు తగు చర్యలు చేపడుతామన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రతిభ గల యువతీ, యువకులు ఎంతో మంది ఉన్నారని, వారికి సరైన విధంగా మార్కెట్‌ను అనుసంధానం చేస్తే అద్భుతమైన ఫలితాలు వస్తాయన్నారు. నియోజకవర్గంలోని పలు మండలాల నుంచి విచ్చేసిన యువతీ యువకులతో ఆయన ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొన్నారు. పలువురు యువతీ యువకులు గ్రామీణ ప్రాంతాల్లో వారు ఎదుర్కొంటున్న ఎన్నో సమస్యలను రాఘవేందర్‌రెడ్డి దృష్టికి తీసుకొచ్చారు. వాటికి స్పందించిన రాఘవేందర్‌రెడ్డి ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ రాఘవేందర్‌రెడ్డి రానున్న రోజుల్లో కల్వకుర్తి, ఆమనగల్లు కేంద్రంగా యువకుల్లో వృత్తి నైపుణ్యం పెంపొందించేందుకు శిక్షణ కేంద్రాలను అలాగే స్వయం ఉపాధి రంగాల్లో రాణించేందుకు అవసరమైన మౌళిక సదుపాయాలను కల్పించేందుకు ఐక్యత ఫౌండేషన్ శక్తి వంచన లేకుండా కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు తదితరులు ఉన్నారు.

## శివ దీక్షలు నిష్టతో చేయాలి

శివ భక్తులతో మాట్లాడుతున్న గురుస్వామి కమ్మరి భూపాలచారి

**జిల్లెడు చౌదరిగూడ, జనవరి 05,(ప్రభాతవార్త):**
మహాశివ రాత్రి సర్వదినాన్ని పురష్కరించుకుని శివ మాలలు దరించే భక్తులు నిష్టతో ఉండాలని గురుస్వామి కమ్మరి భూపాలచారి అన్నారు. గురువారం జిల్లెడు చౌదరిగూడ మండలంలోని పెద్ద ఎల్కిచర్ల గ్రామంలో శివభక్తులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. శ్రీ భ్రమరాంబసమేత మల్లికార్జునస్వామి మహాపాదయాత్ర నిర్వహాన కార్యక్రమంపై ఆయన మాట్లాడారు. మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన శివభక్తులు మాలలు దరించిన తరువాత పాదయాత్రలో పాల్గొనే వారి వివరాలు సేకరించారు. శివ మాలలు దరించే భక్తులు నియమనిష్టలతో కాషాపు రంగు దుస్తులు వాడాలని తెలిపారు. రోజుకు మూడు పూటల స్వామి వారి పూజ కార్యక్రమాలు నిర్వహించాలని, ఒక్క పూట బోజనం చేయాలని తెలిపారు. శివ మాలలు దరించిన వారు ఎంతో శుభ్రత పాటించాల్సి ఉంటుందని పెర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కొండి యాదయ్య, రాధాకృష్ణ, సత్యం, వెంకట్‌రామ్‌రెడ్డి, యాదవరెడ్డి, నర్సింహులు, అంజి తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తా : చైర్మన్

**నాగారం జనవరి5,ప్రభాతవార్త :**
మున్సిపాలిటీ అభివృద్ధి పనులకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని నాగారం మున్సిపల్ చైర్మన్ కౌకుంట్ల చంద్రారెడ్డి అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని ఐదవ వార్డు శ్రీనివాస్ నగర్ కాలనీలో మున్సిపల్ నిధులు సుమారు 5లక్షల రూపాయలతో సిసి రోడ్డు నిర్మాణ పనులకు స్థానిక కౌన్సిలర్‌తో కలిసి భూమి పూజ చేశారు. ఈసందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ...ప్రజలకు ఉపయోగకరంగా రోడ్డు పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ మల్లేష్ యాదవ్, స్థానిక కౌన్సిలర్ అన్నంరాజు లావణ్య శ్రీనివాస్ ,కౌకుంట్ల అనంతరెడ్డి, కాలనీవాసులు, మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## శతాధిక మాతృమూర్తికి అశ్రునివాళి

**దినఖర్మలో పుష్పాంజలి ఘటించిన వీర్లపల్లి శంకర్**

జంగోనిగూడలో శతాధిక వృద్ధురాలు బాలమ్మ దిన కర్మలో నివాళులర్పిస్తున్న వీర్లపల్లి శంకర్ ,తదితరులు

**నందిగామ జనవరి5,ప్రభాతవార్త :**
నందిగామ మండలం కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు జంగ నర్సింలు మాతృమూర్తి, శతాధిక వృద్ధురాలు జంగ బాలమ్మ (100) దినకర్మకు టిపిసిసి ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్ పలువురు రాజకీయ ప్రముఖులు హాజరై నివాళులర్పించారు. వందేళ్లపైగా బ్రతికి తనువు చాలించిన పవిత్రమూర్తి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని వేడుకుంటూ పుష్పాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి దేపల్లే శంకరయ్య గౌడ్, జిల్లా ఎంపిటిసిల సంఘం అధ్యక్షుడు కొమ్ముకృష్ణ, మహేశ్వరం మండల బిఆర్ఎస్ నేత అంబయ్య యాదవ్, రఘునాథ్ యాదవ్, దంగు శ్రీనివాస్ యాదవ్, కాంగ్రెస్ నేతలు బాబర్ ఆలీఖాన్, బాల్‌రాజుగౌడ్, ఆశన్న గౌడ్, పి. రఘు, పట్టణ అధ్యక్షుడు చెన్నయ్య, జంగ అంజయ్య, జంగ సత్తయ్య యాదవ్, శ్రీను యాదవ్, బాల్ రాజ్ యాదవ్, బి. కృష్ణ యాదవ్, టైలర్ కృష్ణ, చించోటి కృష్ణా గౌడ్, డైరెక్టర్లు కుందారం వెంకట్ రెడ్డి, అంజి యాదవ్, మధుసూధన్ గౌడ్, సి. నర్సింలు, చెన్నగళ్ల యాదగిరి, చెన్నయ్య, తదితరులు పాల్గొన్నారు.

## పేదప్రజలకు సిఎంఆర్ఎఫ్ కొండంత అండ

**-టిఆర్ఎస్ సీనియర్ నాయకుడు సిఎల్ శ్రీనివాస్ యాదవ్**



లబ్ధిదారుడికి చెక్కు అందజేస్తున్న శ్రీనివాస్ యాదవ్, తదితరులు

**తలకొండపల్లి జనవరి5,ప్రభాతవార్త :**
రాష్ట్రంలోని పేద ప్రజలకు సిఎంఆర్ఎఫ్ పథకం కొండంత అండగా నిలుస్తుందని తలకొండపల్లి మాజీ ఎంపిపి బిఆర్ఎస్ సీనియర్ నాయకులు సిఎల్ శ్రీనివాస్ యాదవ్ అన్నారు. గురువారం తలకొండపల్లి మండల పరిధిలోని మెదక్‌పల్లి గ్రామానికి చెందిన దరువుల లక్ష్మీదేవి గత కొన్ని నెలల క్రితం అనారోగ్యానికి గురై హాస్పిటల్‌లో లక్షల రూపాయలు ఖర్చు చేయడం పట్ల ఆమెను ఆదుకునేందుకు సిఎంఆర్ఎఫ్ కింద ఒక లక్ష రూపాయలు మంజూరు చేయించారు. మంజూరైన చెక్కును లబ్ధిదారుల స్వగ్రామం మెదక్‌పల్లి గ్రామంలోని ఆమె సొంత ఇంటికి గ్రామ సర్పంచ్ ధరణి శివశంకర్ రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు దరువుల శంకర్‌తో కలిసి వెళ్లి చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలోని ఎంతోమంది పేద ప్రజలకు ముఖ్యమంత్రి సహాయన

## బిఆర్ఎస్ కార్యకర్తలతో ఆత్మీయ సమ్మేళనం

**-పాల్గొన్న ఎమ్మెల్యే మహేష్ రెడ్డి,డిసిసి చైర్మన్ మనోహర్ రెడ్డి**

**చౌడాపూర్ జనవరి5,ప్రభాతవార్త :**

మండల కేంద్రం చౌడపూర్ గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనం సమావేశాన్ని గురువారం నిర్వహించారు.మండల పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెలేనయ మహేష్ రెడ్డి,డిసిసిబి చైర్మన్ మనోహర్ రెడ్డి హాజరయ్యారు.ఎమ్మెల్యే మహేష్ రెడ్డి మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్రంలో మళ్లీ బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి తెచ్చే విధంగా ప్రతి కార్యకర్త పని చేయాలని,ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.డిసిసిబి చైర్మన్ మనోహర్ రెడ్డి మాట్లాడుతూ....రాష్ట్రంలో ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతున్నాయని,పార్టీ కోసం పని చేసే ప్రతి కార్యకర్తను కంటికి రెప్పల కాపాడుకుంటామని, కష్టపడి పని చేసే కార్యకర్తలను గుర్తిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కొప్పుల అనిల్ రెడ్డి,ఎంపిపి సత్యహరిచంద్ర,జడ్పిటిసి రాందాస్ నాయక్,మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి,మార్కెట్ కమిటీ చైర్మన్ హరికృష్ణ,పిఎసిఎస్ వైస్ చైర్మన్ నాగరాజు,రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు రాజు,ప్రధాన కార్యదర్శి నర్సింహులు,చౌడపూర్ సర్పంచ్ రంగారెడ్డి,ఎంపిటిసి శంకర్,యువజన నాయకులు మఠం రాజశేఖర్,మందిపాల్ వెంకట్,మేఘ్య నాయక్,శ్రీకాంత్ రెడ్డి,రామ్ లాల్,జుబేర్,అశోక్ వివిధ గ్రామాల సర్పంచ్లు,గ్రామ పార్టీ అధ్యక్షులు, కార్యదర్శులు, నాయకులు,కార్యకర్తలు,పాల్గొన్నారు.

## 7న కొందుర్గులో రాష్ట్రస్థాయి వాలీబాల్ టోర్నమెంట్

వాలీబాల్ పోటీల వివరాలను వెల్లడిస్తున్న వైస్ ఎంపీపీ రాజేష్పటేల్

**కొందుర్గు, జనవరి 5, (ప్రభాతవార్త) :**

మండల కేంద్రంలో ఈనెల 7వ తేదిన ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో 16వ రాష్ట్ర స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు మండల వైస్ ఎంపీపీ రాజేష్పటేల్ తెలిపారు. ఈటోర్నమెంట్ను ప్రారంభించటానికి ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ వస్తున్నట్లు ఆయన చెప్పారు. అన్ని పార్టీల నాయకులు, యువకులు, క్రీడాకారులు మండల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని క్రీడాకారులను ప్రోత్సహించాలని ఆయన కోరారు. అనంతరం ఆయన విలేకరుల సమావేశంలో వివరాలను వెల్లడించారు. ఈ సమావేశంలో నాయకులు శ్రీనివాస్రెడ్డి, బోరిగ నరేందర్, మహేందర్, ఇసారి సత్యం, శ్యాం, రాజు, బాలరాజు, భ్యాగరి రవి, ప్రవీణ్, యూత్ అధ్యక్షుడు ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలలో పనులు నాణ్యతతో పూర్తిచేయాలి

ఘట్కేసర్ ఇడబ్ల్యుఎస్కాలనీలో పాఠశాలలో పనులను పరిశీలిస్తున్న మున్సిపల్ వైస్చైర్మన్ మాధవరెడ్డి

**ఘట్కేసర్, జనవరి 5, ప్రభాతవార్త:**

విద్యార్థులకు ఇబ్బందులు కల్గకుండా నిర్మాణ పనులు చేయాలని మున్సిపల్ వైస్చైర్మన్ పలుగుల మాధవరెడ్డి అన్నారు. ఘట్కేసర్ మున్సిపల్ 9వ వార్డులోని ఇడబ్ల్యుఎస్కాలనీ తెలుగు మీడియం పాఠశాలను గురువారం ఆయన సందర్శించారు. మన బస్తీ-మన బడి కార్యక్రమంలో భాగంగా పాఠశాలకు మంజూరు చేసిన నిధులతో విద్యార్థులకు అవసరమైన సదుపాయాలను ఏర్పాటు చేస్తున్నారు. నిర్మాణ పనులు జరుగుతున్నందున పిల్లలకు ఇబ్బంది లేకుండా పనులను సకాలంలో పూర్తి చేయాలని ఆయన కాంట్రాక్టర్ కుమార్కు సూచించారు. మున్సిపల్ ఏఈ నరేశ్కుమార్, టీచర్ హైమవతి, మాజీ వార్డుసభ్యులు దేవరకొండ పద్మచారీ, నాయకులు నజీర్ తదితరులు ఉన్నారు.

## సంక్రాంతి సంబరాలను సామరస్యంగా నిర్వహించుకోవాలి

**డిసిసిబి చైర్మన్ బుయ్యని మనోహర్రెడ్డి**

క్రికెట్ ఆడుతున్న డిసిసిబి చైర్మన్ బుయ్యని మనోహర్రెడ్డి

**కుల్కచర్ల జనవరి 05,ప్రభాతవార్త :**

కొద్ది రోజుల్లో జరిగే సంక్రాంతి సంబరాలను సామరస్యంగా నిర్వహించుకోవాలని డిసిసిబి చైర్మన్ బుయ్యని మనోహర్రెడ్డి అన్నారు.గురువారం.వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల పరిదిలోని బండవెల్కిచర్ల గ్రామంలో సంక్రాంతి సంబరాలను పురస్కరించుకుని నిర్వహిస్తున్న క్రీడా పోటీలను ఆయన ప్రారంబించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.క్రీడల పట్ల యువత ఆసక్తిని పెంచుకోవాలని సూచించారు.క్రీడలు శారీరక ధారుఢ్యం,మానసిక ఉల్లాసంతో పాటు స్నేహ సంభందాలు పెంపొందుతాయని అన్నారు.బిఆర్ఎస్ ప్రభుత్వం క్రీడాభివృద్ధికి ప్రత్యేక చొరవ తీసుకుంటున్నదని తద్వారానే ఊరూరా క్రీడా ప్రాంగణాలను ఏర్పాటు చేస్తుందని తెలిపారు.సంక్రాంతి ఉత్సవాలను సంతోషంగా జరుపుకోవాలని సంక్రాంతి పండుగ అనగానే క్రీడా పండుగగా పరిగి నియోజకవర్గంలో అన్ని మండలాల్లో యువత పలు క్రీడా పోటీలు నిర్వహిస్తారని క్రీడాకారులకు ప్రోత్సాహం అందిస్తూ సహకరిస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ శిరీష లక్ష్మారెడ్డి,ఎంపిపి సత్య హరిశ్చంద్ర,ఉప సర్పంచ్ రాములు,భరత్ గ్రామ నాయకులు శ్రీనివాస్, సత్యంరెడ్డి,వెంకటయ్య,ఎంపిటిసి రాంలాల్,మొగులయ్య, రవిందర్రెడ్డి, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## గుర్తు తెలియని వాహనం ఢీ కొని వ్యక్తి మృతి

**పెద్దేముల్, జనవరి 5, ప్రభాతవార్త:**

గుర్తు తెలియని వాహనం ఢీ కొని ఓ వ్యక్తి మృతిచెందిన సంఘటన పెద్దేముల్ పోలీస్స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఎస్ఐ అబ్దుల్ రవూఫ్ తెలిపిన వివరాల ప్రకారం...పెద్దేముల్ మండలం కొండాపూర్ గ్రామానికి చెందిన మొగులప్ప ( 55) రోజు వారి పనులలో భాగంగా బయటకు బయలుదేరారు. ఇంటికి వస్తున్న క్రమంలో బుదవారం రాత్రి దుగ్గాపూర్ గేటు సమీపంలో గుర్తు తెలియని వాహనం ఢీ కొని అక్కడికక్కడే మృతి చెందాడు. కుటుంబ సభ్యుల పిర్యాదు మేరకు కేసునమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

# 7న మహాబూత్ సమ్మేళన్

**-బీజేపీ ఇన్చార్జ్ యెన్నం శ్రీనివాస్రెడ్డి**

మాట్లాడుతున్న శ్రీనివాస్రెడ్డి.

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, జనవరి 5, ప్రభాతవార్త :**

తెలంగాణలో బీజేపీ జెండా ఎగురవేస్తామని తాండూరు నియోజకవర్గం పాలక్, మాజీ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్రెడ్డి విశ్వాసం వ్యక్తం చేశారు. అందులో భాగంగా పార్టీని బలోపేతం చేస్తున్నామని తెలిపారు. ఈనెల 7న మహాబూత్ సమ్మేళన్ కార్యక్రమం చేపడుతున్నట్లు వెల్లడించారు. పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా పర్యవేక్షణలో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల సమ్మేళన్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. డిజిటల్ స్క్రీన్ ద్వారా ఏడు వేల మంది క్రియాశీల సభ్యులతో జేపీ నడ్డా వీక్షించి తగిన సలహాలు సూచనలు ఇస్తారని చెప్పారు. గురువారం తాండూరు పార్టీ ఆఫీసులో జిల్లా అధ్యక్షుడు సదానందరెడ్డి, సీనియర్ నేతలు యు.రమేష్కుమార్, ఎం.నరేష్ మహారాజ్, మురళీకృష్ణగౌడు, అంతారం లలిత, బంటారం భద్రేశ్వర్, లావణ్య, సాహు శ్రీలత, రజనీ కాంత్, రామూనాయక్, హనుమంతు ముదిరాజ్ తదితరులతో నిర్వహించిన మీడియా సమావేశంలో యెన్నం శ్రీనివాస్రెడ్డి వివరాలు వెల్లడించారు. రాబోయే ఎన్నికల్లో గెలుపే ధ్యేయంగా కేంద్ర, రాష్ట్ర పార్టీ అధిష్టానాలు ప్రత్యేక దృష్టి సారించాయని తెలిపారు. అందులో భాగంగానే ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి పాలక్లను నియమించిందన్నారు. కార్యకర్తలతో సమన్వయం, సంస్థాగత కమిటీల నియామకం చేపడుతున్నామని వివరించారు. తెలంగాణలో సీఎం కేసీఆర్ పాలనను అంతం చేస్తామని స్పష్టం చేశారు. బీజేపీలో చేరేందుకు చాలా మంది ఉత్సుకత చూపుతున్నారని తెలిపారు. ప్రజలు కూడా మార్పు కోరుతున్నారని తెలిపారు. తాండూరులో బీజేపీ శ్రేణులు ఏకతాటిపై ఉన్నారని కొనియాడారు. నియోజకవర్గంలో 266 బూత్లతో కమిటీలు నియమించడం సంతోషకరమని కితాబిచ్చారు. గుజరాత్, యూపీ, మధ్యప్రదేశ్లలో సంస్థాగతం బలోపేతం వల్ల విజయాలు సాధ్యమైనాయని, ఇక్కడా అదే విధానం అమలు చేస్తామని వెల్లడించారు. తాండూరులో మహేందర్రెడ్డి, రోహిత్రెడ్డి వల్ల అభివృద్ధి వెనకంజ వేసిందని విమర్శించారు. ఎమ్మెల్యే రోహిత్రెడ్డి వల్ల రాష్ట్రానికే చెడ్డపేరు వచ్చిందని, ఇదంతా ప్రజలు గమనిస్తున్నారని యెన్నం శ్రీనివాస్రెడ్డి అన్నారు.

# జిల్లా ఆసుపత్రిలో వైద్య సేవలు బేష్ .!

**- ఆసుపత్రిని సందర్శించిన కాయకల్ప బృందం**

జిల్లా ఆసుపత్రిని సందర్శించిన కాయకల్ప అధికారుల బృదం

**తాండూరు, జనవరి 5, ప్రభాతవార్త :**

జిల్లా ఆసుపత్రిలో వైదయ సేవలు బేష్ అని కాయకల్ప అధికారుల బృదం సంతృప్తి వ్యక్తం చేశారు. వికారాబాద్ జిల్లా తాండూరులోని ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిని కాయకల్ప అధికారుల బృదం సందర్శించారు. ప్రతి ఏడాది కేటాయించే కాయకల్ప అవార్డు ఎంపికలో భాగంగా గజ్వేల్ ఆసుపత్రి కాయకల్ప బృదం గురువారం జిల్లా ఆసుపత్రితో పాటు మాతా శిశు ఆసుపత్రిని సందర్శించారు. కాయకల్ప బృదం ఇంచార్జ్ డాక్టర్ సాయికిరణ్ ఆద్వర్యంలో బృందం సభ్యులు డాక్టర్ రాము, కె.మరియా, స్వామి తదితరులు ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ రవిశంకర్తో కలిసి ఆసుపత్రిలో రోగులకు అందిస్తున్న సేవలను, ఆపరేషన్ థియేటర్, మెడికల్ స్టోర్రూమ్ తదితర వార్డులను పరిశీలించారు. వైద్య సేవలతో పాటు పారిశుధ్యం, పరిసరాల నిర్వాహణ వంటి అంశాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఆస్పురతిలో రోగులకు అందిస్తున్న సేవలపై కాయకల్ప బృదం సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాయకల్ప అవార్డు ఎంపికలో భాగంగా జిల్లా ఆసుపత్రిని, మాతా శిశు ఆసుపత్రిని సందర్శించడం జరిగిందని తెలిపారు. నివేధికను ఉన్నతిధికారులకు అందజేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆసుపత్రి వైద్యులు డాక్టర్ రమణబాబు, డాక్టర్ ఆనంద్గోపాల్రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

# బాల్యంలోనే సమాజం పట్ల స్పృహ కల్గి ఉండాలి

**-మజీద్పూర్లో గ్రామ బాలల పరిరక్షణ కమిటీ ఏర్పాటు**

మజీద్పూర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న సర్పంచు ఎస్.మోహన్రెడ్డి,పాల్గొన్న కార్యదర్శి శ్రీనివాస్రెడ్డి, జిల్లా బాలల పరిరక్షణ కమిటీ సభ్యులు శ్రావణ్కుమార్,తదితరులు

**శామీర్పేట, జనవరి 5, ప్రభాతవార్త**

బాల్యంలోనే సమాజం పట్ల స్పృహ కల్గి ఉండాల్సిన అవసరం ఉందని, బాల బాలికల రక్షణ, పిల్లల భద్రత అందరి బాధ్యత అని మజీద్పూర్ గ్రామ సర్పంచు ఎస్.మోహన్రెడ్డి పేర్కొన్నారు. గురువారం శామీర్పేట మండలంలోని మజీద్పూర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో సంరక్షణ కోసం గ్రామ బాలల పరిరక్షణ కమిటీ ఏర్పాటు కోసం గ్రామ సర్పంచు మోహన్రెడ్డి సమక్షంలో సమావేశం జరిగింది. జిల్లా బాలల పరిరక్షణ సభ్యులు శ్రావణ్కుమార్ ఆధ్వర్యంలో కమిటీ ఏర్పాటు జరిగింది. ఈ సందర్భంగ గ్రామ సర్పంచు ఎస్.మోహన్రెడ్డి మాట్లాడుతూ 0-18సంవత్సరాల మధ్య వయస్సు గల బాలబాలికల రక్షణ,సంరక్షణ, వారి భద్రత అందరి బాధ్యతగ గుర్తించాలన్నారు. ప్రతి నెలలో జరిగే గ్రామసభలో బాలబాలికల రక్షణ, భద్రతలపై, మహిళల సమస్యలపై చర్చించటం జరుగుతుందన్నారు. జిల్లా బాలల పరిరక్షణ సభ్యులు శ్రావణ్కుమార్ మాట్లాడుతూ బాలబాలికలపై జరుగుతున్న అఘాయిత్యాలపై, బాల్యవివాహాలపై, బడిఈడు పిల్లలు బడిలో ఉండాలని పలు అంశాలపై ఈ సమావేశంలో చర్చించటం జరిగిందన్నారు. ఆపదలో ఉన్న బాలబాలికల కోసం ఎలాంటి సమస్యలు వచ్చినా 1098నెంబర్కు కాల్ చేయవచ్చని అన్నారు. ఈ ఉచిత టోల్ఫ్రీనెంబరు జాతీయ స్థాయిలో పనిచేస్తుందన్నారు. గ్రామ స్థాయి బాలల పరిరక్షణ కమిటీలో గ్రామంలోని బాల్యవివాహాలు జరగకుండ చూడాలన్నారు. గ్రామంలో వివాహం జరిగిన వారివి గ్రామపంచాయతీలో తప్పనిసరిగా నమోదు చేసుకుని, గ్రామపంచాయతీ నుంచి నోఆబక్షన్ సర్టిఫికెట్ తీసుకుని వివాహం చేసుకోవాల్సి ఉంటుందని అన్నారు. బడిఈడు పిల్లలు బడిలో ఉండేలా చూడాలని, పిల్లలు బాలకార్మికులుగ మారకుండ చూడాలని అన్నారు. లైంగిక వేధింపులు, మానసికంగ ఇబ్బందికి గురికాకుండ చూడాలని సూచించారు. పిల్లలపై అఘాయిత్యాలు, అక్రమ రవాణా, దత్తత ప్రక్రియ తల్లిదండ్రులో కోల్పోయిన పిల్లలకు స్పాన్సర్షిప్ ఇవ్వటం, విద్యవసతి కల్పించటం జరుగుతుందని, పిల్లలు సోషల్ మీడియాలో జరిగే అనర్థాలకు గురికాకుండ విద్యపై దృష్టి పెట్టేలా చూడలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో ఉపసర్పంచు తుంకి కుమార్, అంగన్వాడి టీచర్ అనురాధ, కరుణ, లావణ్య, విఓసత్యవతి, లావణ్య, వార్డుసభ్యులు ఉద్దెమర్రి సుశీల, గ్రామపాఠశాలల ప్రధానోపాధ్యాయులు, చైర్మన్, విఆర్ఎ, ఆశావర్కర్లు లావణ్య, పలువురు ప్రజా ప్రతినిధులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలి

సమావేశంలో మాట్లాడుతున్న కృష్ణరెడ్డి

**మర్పల్లి జనవరి 5, ప్రభాతవార్త :**

కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త సైనికునిగా పనిచేసి పార్టీకి పూర్వ వైభవం తేవాలని బ్లాక్ టు కాంగ్రెస్ అధ్యక్షులు కృష్ణరెడ్డి మాజి మండల అధ్యక్షులు నర్సింలు శంకరయ్యగౌడ్ మైనార్టి సెల్అధ్యక్షులు కలీమొదీన్ అన్నారు గురువారం నాడు మండల కేంద్రం లోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ముక్యకార్య కర్తల సమావేశంలో వారు మాట్లాడుతూ... ఈనెల 9నుండి వర్కింగ్ ప్రెసిడెంట్ల సమక్షంలో పార్టీ బలోపేతానికి ప్రతి గ్రామానికి వెళ్లి సమస్యలను తెలుసుకొని పార్టి కార్యకర్తలను జాగృతం చేస్తామన్నారు పార్టీకి దూరమైన ఎందరో తిరిగి పార్టీలో చేరెందుకు ముందుకు వస్తున్నారని అలాంటి వారందరిని స్వాతతిస్తామన్నారు 9సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో అభివృద్ధి పూర్తిగా కుంటుపడిందని మొసపూరితమైన మాటలతో కాలం గడుపుతున్నారని వారు అన్నారు.బిఆర్ఎస్ పార్టీపై ప్రజల్లో నమ్మకం పోయిందని వచ్చె ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం ఖాయమన్నారు కాంగ్రెస్ పార్టీ అమలు చేసిన21 సంక్షేమ పథకాలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రద్దు చేశాయని కాంగ్రెస్ ఆయంలోనె జరిగిన అబివృద్ధి తప్ప బిఆర్ఎస్లో జరిగింది.ఎమిలేదన్నారు ప్రభుత్వల వైఫల్యాలను ప్రజల ముందు ఎండగడతామన్నారు పలు వ్యవసాయ పథకాలను రద్దుచేసి రైతుబంధు ఇస్తున్నారని అన్నారు రుణమాఫి డబుల్ బెడ్ రూమ్దళితులకు మూడు ఎంకరాలు వంటి వాగ్దానాలు ఏమయ్యాని కాంగ్రెస్ ఆయంలోనే ఒకేసారి రుణమాఫి పక్కగృహాల మంజూరి జరిగాయని వారు అన్నారు ఈసమావేశంలో జిల్లా మండలస్తాయి నాయకులు శేఖర్గుప్త బాల్రెడ్డి సంజీవరెడ్డి రాచ్చన్న అబ్రం అశోక్రెడ్డి సురేష్ ఫాఫి గోపాల్ మదుకర్రెడ్డి రాఖేష్ సాయి సలీమ్ నాగేష్ ఎంపిటీసి మహేష్ అశోక్ నసీరోదిన్ తదితరులు పాల్గొన్నారు.

## దమ్మాయిగూడలో తపాలా కార్యాలయం ప్రారంభం

తపాలా కార్యాలయంను ప్రారంభిస్తున్న ఐపిఓ,సీనియర్ పోస్టాఫీసు సూపరిండెంట్ నరేష్,మున్సిపల్ చైర్మన్ వసుపతి ప్రణీత శ్రీకాంత్గౌడ్

**కీసర,జనవరి5,ప్రభాతవార్తః**

దమ్మాయిగూడ మున్సిపల్ పరిధిలో ఐపిఓ,సీనియర్ పోస్టాఫీసు సూపరిండెంట్ వై.నరేష్ గురువారం మున్సిపల్ చైర్మన్ వసుపతి ప్రణీత శ్రీకాంత్ గౌడ్తో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోస్టాఫీసు సేవింగ్స్ బ్యాంక్ అంటే సేవింగ్స్ ఖాతాలు రికరింగ్ డిపాజిట్ ఖాతాలు సుకన్య సమృద్ధి ఖాతాలు,పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్ ఖాతాలు,సీనియర్ సిటిజన్ ఖాతాలు,టైమ్ డిపాజిట్ ఖాతాలు,నెవరారీ ఆదాయ పథకం ఖాతాలు మొదలైనవన్నారు.జాతీయ పోదుపు పథకం సర్టిఫికెట్లు వంటి అన్ని సేవలను అందిస్తుందన్నారు.వికాస్ పత్రాలు,మనీ ఆర్డర్ల బుకింగ్ రిజిస్టర్డ్ లెటర్లు,స్పీడ్ పోస్ట్ లెటర్లు,పార్సిల్ బుకింగ్లు మొదలైన ఇతర సేవలతో పాటు ఆసరా పెన్షన్ చెల్లింపులను కూడా పంపిణీ చేస్తుందన్నారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ వసుపతి ప్రణీత శ్రీకాంత్గౌడ్ తన స్వంత నిధులు ఒకొక్కరికి 10 వేల చొప్పున 50 మంది నిరుపేద చిన్నారులకు సుకన్య సమృద్ధి యోజన పథకం ద్వారా ఖాతాలు తెరిపించినందుకు ఆమేను అభినంధించారు.పోస్టాఫీసు సేవలను దమ్మాయిగూడ ప్రజలు అందరూ వినియోగించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ మాదిరెడ్డి నరేందర్రెడ్డి,కౌన్సిలర్లు నాగాయపల్లి శ్రీనివాస్,కొత్త హేమలత శ్రీనివాస్గౌడ్,వరగంటి వెంకటేష్,మాదిరెడ్డి పావనిరెడ్డి,గురువెల్లి వెంకటరమణ,వసుపతి రమేష్గౌడ్,రామారం శ్రీహరిగౌడ్,నాయకులు వసుపతి శ్రీకాంత్గౌడ్,సంపనబోలు హరిగౌడ్,కొత్త భాస్కర్గౌడ్,భాజామియా,అసిస్టెంట్ సూపరిండెంట్ శ్రీనివాస్ నాయక్,సికింద్రాబాద్ ఈస్ట్ సబ్ డిఎన్,డిఆర్ నర్సింహ్మారావు,తపాలా శాఖా సబ్ పోస్ట్ మాస్టర్ వీరయ్య పాల్గొన్నారు.

## తుర్కపల్లిలో గ్రామ బాలల పరిరక్షణ కమిటీ ఏర్పాటు

**శామీర్పేట, జనవరి 5, ప్రభాతవార్త**

తుర్కపల్లి గ్రామ సర్పంచు జి.కవితవేణుగోపాల్రెడ్డి సమక్షంలో గ్రామ బాలల పరిరక్షణ కమిటీ ఏర్పాటు కోసం సమావేశం జరిగింది. శామీర్పేట మండలంలోని తుర్కపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో బాలల పరిరక్షణ కమిటీ ఏర్పాటుతో పాటు బాలల పరిరక్షణ కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తలపై చర్చించారు. పిల్లల భద్రత అందరి బాధ్యత అని, బాలబాలికల సంరక్షణ కోసం కృషి చేయాల్సిన అవసరం ఉందని గ్రామ సర్పంచు జి.కవితవేణుగోపాల్రెడ్డి పేర్కొన్నారు. 0-18మధ్య వయస్సు గల బాలబాలికల సంరక్షణ, భద్రత పై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహణ కల్పించారు. జిల్లా బాలల పరిరక్షణ సభ్యులు శ్రావణ్కుమార్ పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. పిల్లల సంరక్షణ, మహిళల భద్రత గురించి చర్చించారు. ఆపదలో ఉన్న బాలబాలికలు ఎలాంటి ఇబ్బందులు పడుకుండ ఉండటానికి ఉచిత టోల్ఫ్రీనెంబరు 1098 జాతీయ స్థాయిలో పనిచేస్తుందని, అవసరం ఉన్నపుడు వినియోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచు జి.కవితవేణుగోపాల్రెడ్డితో పాటు గ్రామపంచాయతీ కార్యదర్శి పి.రవీందర్రెడ్డి, ఉపసర్పంచు యూసుఫ్బాబ, అంగన్వాడి టీచర్ అనురాధ, విజయలక్ష్మి, సుజాత, లావణ్య, జయ, డాక్టర్ సృజన, విఒ కవిత, ఎఎన్ఎం లావణ్య, లలిత, వార్డుసభ్యులు దాసరి మమత, ఉప్పల చంద్రారెడ్డి, హెచ్ఎం శారద, చైర్మన్ కృష్ణ, ఎల్లం, ఆశ సంతోష, పలువురు ప్రజాప్రతినిధులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

తుర్కపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామ సర్పంచు జి.కవితవేణుగోపాల్రెడ్డి సమక్షంలో గ్రామ బాలల పరిరక్షణ కమిటీ ఏర్పాటుకు సమావేశం జరిగిన దృశ్యం

## మంత్రికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ఎంపిపి ఇందిర

మంత్రి చామకూర మల్లారెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్న ఎంపిపి మల్లారపు ఇందిర లక్ష్మీనారాయణ

**కీసర,జనవరి5,ప్రభాతవార్తః**

రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డికి మండల ఎంపిపి మల్లారపు ఇందిర లక్ష్మీనారాయణ గురువారం తన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఆంగ్ల నూతన సంవత్సరం 2023లో ప్రజలు కొత్త ఆలోచనలు,సరికొత్త నిర్ణయాలు,ఆశలు,ఆశయాలతో ముందుకెళ్లాలన్నారు.నూతన సంవత్సరంలో ప్రతి ఒక్కరి జీవితానికి వారి శ్రేయస్సుతో పాటు ఆనందాన్ని తీసుకువస్తుందని ఆకాంక్షిస్తూ మండల ప్రజలకు 2023 నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో జడ్పి వైస్ చైర్మన్ బెస్త వెంకటేష్, మండల వైస్ఎంపిపి సత్తిరెడ్డి,ఎంపిటిసి పండుగ కవిత శశికాంత్ పాల్గొన్నారు.

## ఆన్లైన్లో దరఖాస్తు చేసుకున్న ఫారాలను కార్యాలయంలో అందజేయాలి : ఎంపిడిఓ రమేష్

**బషీరాబాద్, జనవరి 5, ప్రభాతవార్త:** మైనార్టీ రుణాల కోసం ఆన్లైన్లో దరఖాస్తు చేసుకున్న ఫారాలను బషీరాబాద్ మండల పరిషత్ కార్యాలయంలో అందజేయాలని యంపిడిఓ రమేష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా యంపిడిఓ రమేష్ మాట్లాడుతూ ధరఖాస్తు ఫారమ్తో పాటు కులం, ఆదాయం, ఆధార్కార్డు, బ్యాంక్ పాస్బుక్ను జిరాక్స్లను జతచేసి ఈ నెల 9వ తేది లోపు కార్యాలయంలో ఇవ్వాలని కోరారు.

## చిట్టపల్లిలో బూత్ కమిటీల ఎన్నిక

నియమితులైన నూతన కార్యవర్గం

**కోడంగల్, జనవరి 5, ప్రభాతవార్త:**

కోడంగల్ అసెంబ్లి పరిధిలోని చిట్టపల్లిలో బిజేపి మండల అధ్యక్షులు బందెప్ప అధ్వర్యంలో 247,248 బూత్ కమిటీలను పూర్తి చేయడం జరిగింది. ఇట్టి సమావేశానికి అసెంబ్లి పాలకు అందెల శ్రీరాములు యాదవ్, అసెంబ్లి కన్వీనర్ కుండు నర్సిములు, కో కన్వీనర్ రాము,రాష్ట్ర అధికార ప్రతినిధి కిషోర్ మోర్చా పాండురంగా మండల ప్రధానకార్యదర్శి కరాటే శీను, మండల ఉపాధ్యాక్షులు రవిశాస్త్రి మండల కిసాన్మోర్చా నాయకుడు రాజు బూత్ అధ్యక్షు లు రొయ్యల రాములు, ముత్యాల రమేష్ను ఎన్నుకోవడం జరిగిందని అన్నారు.

## మౌలిక వసతుల కల్పన కోసం సర్వే

**-ఈఈ ఫణికుమారి**

సర్వే చేస్తున్న అధికారులు

**కోడంగల్, జనవరి 5, ప్రభాతవార్త:**

కోడంగల్ ఎమ్మెల్యే పట్నం నరేందర్రెడ్డి ఆదేశాల మేరకు మౌళిక వసతుల కల్పన కోసం సర్వే చేస్తున్నట్లు ఈఈ పనికుమారి తెలిపారు. ప్రతి తాండాకు బీటి రోడ్డు, గ్రామపంచాయతీ భవనాలు,అంగన్వాడి భవనాల ప్రతిపాదనలు, నెట్వర్క్లేని తాండాలు, త్రీఫేస్ కరెంటు సరఫరా ఉందా లేదా అనే విషయమై సర్వే చేసున్నట్లు తెలిపారు. పోచమ్మ తాండా నుంచి మైసమ్మ తాండా వరకు సర్వే నిర్వహించడం జరిగిందని అన్నారు. శుక్రవారం బోంరెస్పెట్, శనివారం దౌల్తాబాద్ మండలాలలో సర్వే చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పోచమ్మతాండా సర్పంచ్ శంకర్నాయక్, వర్క్ ఇన్స్పెక్టర్ నారాయణ, సంతోష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు సహాయం చేసే గుణం అలవర్చుకోవాలి

**-మాజీ ఉపసర్పంచ్ పురుషోత్తం**

**పెద్దేముల్, జనవరి 5, ప్రభాతవార్త:**

ప్రతిఒక్కరు సహాయం చేసే గుణం అలవర్చుకోవాలని నాగులపల్లి మాజీ ఉపసర్పంచ్ పురుషోత్తం అన్నారు. గురువారం పెద్దేముల్ మండలం నాగులపల్లి గ్రామానికి చెందిన తలారి చంద్రప్ప అనారోగ్యంతో మృతిచెందారు. మాజీ ఉపసర్పంచ్ పురుషోత్తం అధ్వర్యంలో బివిజి పౌండేషన్ తాండూరు బాలాజి ఆసుపత్రి యజమాని డ్డార్ సంపత్కుమార్ బాధిత కుటుంబానికి ఆర్